తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శుక్రవారం 21 ఫిబ్రవరి 2025 | పేజీలు-18

## హామీల పేరుతో రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



4

# చెత్త సామాన్ల మధ్యలో గంజాయి



**రంగారెడ్డి జిల్లాలో భారీగా గంజాయి పట్టివేత**

**300 కిలోల గంజాయి, కంటైనర్ స్వాధీనం**

**పట్టుబడ్డ గంజాయి విలువ రూ. కోటి ఉంటుదని అంచనా**

రాష్ట్రంలో గంజాయి, మత్తుపదార్థాల నియంత్రణకు పోలీసులు ఎన్ని చర్యలు చేపట్టినప్పటికీ అక్రమ రవాణాదారులు మాత్రం ఏదో విధంగా వాటిని రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్నారు. తాజాగా రంగారెడ్డి జిల్లాలోని అబ్దుల్లాపూర్‌మెట్ పరిధిలో గురువారం అధికారులు భారీగా గంజాయి సీజ్ చేశారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు. కోటి ఉంటుందని అంచనా వేస్తున్నారు. రూ.కోటి విలువైన 300 కిలోల గంజాయి సీజ్ : ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం నుంచి హైదరాబాద్?కు తరలించే క్రమంలో ముందస్తు సమాచారంతో మహేశ్వరం ఎస్‌వోటీ సిబ్బంది, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలోనే అక్రమంగా తరలిస్తున్న గంజాయిని గుర్తించారు. అధికారుల తనిఖీల్లో భాగంగా 300 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని సీజ్? చేశారు. కంటైనర్?ను కూడా సీజ్? చేశారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు కోటి రూపాయలు ఉంటుందని అధికారులు వివరించారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

2

## తిగుల్‌లో సమస్యల తిష్ట పట్టించుకోని ప్రత్యేక అధికారులు



ఇబ్బందులు పడుతున్న ప్రజలు
ఇళ్ల మధ్య మురుగు కుంట
ప్రజలకు తప్పని తంటాలు

ప్రత్యేక పాలనలో పల్లెలు సమస్యలతో సతమతమవుతున్నాయి. పారిశుధ్య లోపం, తాగునీటి సమస్యలు.. విద్యుత్ దీపాలు సమస్యలు రాజ్యమేలు ఓతున్నాయి. పట్టించుకోవాల్సిన అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. కార్యదర్శిలు పనిభారంతో తమకేమి తెలియదు అన్నట్లు వ్యవహరిస్తున్నారు.

4

పోలేపల్లి ఎల్లమ్మ తల్లిని

## దర్శించుకోనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడి

### ముమ్మర ఏర్పాట్లలో అధికారులు

**కొడంగల్ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి న్యూస్ :**

పోలేపల్లి ఎల్లమ్మ జాతర పురస్కరించుకొని ఈనెల 20వ తేదీ నుండి ప్రారంభం అయ్యో పోలె పల్లి ఎల్లమ్మ దేవస్థానం జాతరకు వచ్చే భక్తులకు విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ - మిగతా2లో



## చెత్త సామాన్ల మధ్యలో గంజాయి

రాష్ట్రంలో గంజాయి, మత్తుపదార్థాల నియంత్రణకు పోలీసులు ఎన్ని చర్యలు చేపట్టినప్పటికీ అక్రమ రవాణాదారులు మాత్రం ఏదో విధంగా వాటిని రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్నారు. తాజాగా రంగారెడ్డి జిల్లాలోని అబ్దుల్లాపూర్‌మెట్ పరిధిలో గురువారం అధికారులు భారీగా గంజాయి సీజ్? చేశారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు. కోటి ఉంటుందని అంచనా వేస్తున్నారు. రూ.కోటి విలువైన 300 కిలోల గంజాయి సీజ్ : ఆంధ్రప్రదేశ్?లోని విశాఖపట్నం నుంచి హైదరాబాద్?కు తరలించే క్రమంలో ముందస్తు సమాచారంతో మహేశ్వరం ఎస్?వోటీ సిబ్బంది, అబ్దుల్లాపూర్?మెట్? పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలోనే అక్రమంగా తరలిస్తున్న గంజాయిని గుర్తించారు. అధికారుల తనిఖీల్లో భాగంగా 300 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని సీజ్? చేశారు. కంటైనర్?ను కూడా సీజ్? చేశారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు కోటి రూపాయలు ఉంటుందని అధికారులు వివరించారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

"అహ్మద్ గులాబ్ షేక్ అనే వ్యక్తి పుణెలో పుట్టి పెరిగి అక్కడే చదువుకొని డ్రైవర్?గా పనిచేస్తున్నాడు. మహారాష్ట్రలోని పుణెలో ఉన్న వైభవ్, దేవా అనే వ్యక్తులకు ఈ మత్తు పదార్థాలను ఇతను అమ్ముతున్నాడు. దీని ద్వారా మత్తు పదార్థాలను మొత్తం ఆ ప్రాంతంలో విస్తరిస్తున్నారు. గులాబ్ షేక్ వారికి గంజాయి అమ్మిన ప్రతిసారి రూ.3 లక్షలు ఇస్తున్నారు. ఇతనికి గంజాయి సోర్స్?గా ఉన్న బుజ్జిబాబు అనే వ్యక్తిని కూడా గుర్తించడం జరిగింది" –సుధీర్ బాబు, రాచకొండ సీపీ రెచ్చిపోతున్న గంజాయి అక్రమ రవాణా ముఠా : రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల రహితంగా చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఎక్కడా మత్తుపదార్థాల మాట వినపడకూడదని కూడా అధికారులకు సూచించారు. మరోవైపు పోలీసులు కూడా సీఎం ఆదేశాలను పకడ్బందీగా అమలు చేస్తున్నారు. అయినప్పటికీ గంజాయి ముఠాలు మాత్రం రెచ్చిపోతున్నాయి. మత్తపదార్థాలను గుట్టుగా తరలిస్తున్న, సరఫరా చేస్తున్న ఎన్నో ముఠాలను పోలీసులు పట్టుకున్నారు.

## మధుబని రైల్వే స్టేషన్ ఘటనలో రైల్వే ఆస్తిని ధ్వంసం చేసిన అల్లరి మూకలపై కఠిన చర్యలు

మధుబని రైల్వే స్టేషన్ ఘటనలో ప్రత్యేక బృందం ఏర్పాటు దోషులను గుర్తించే చర్యలను చెప్పటింది రైల్వే రక్షణ దళం 10 ఫిబ్రవరి 2025న మధుబని రైల్వే స్టేషన్‌లో రైలు ప్రయాణికుల ఒక వర్గం అల్లర్లు సృష్టించి, జయనగర్ %-% న్యూఢిల్లీ మార్గంలో నడిచే స్వాతంత్ర్య సైనాని ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నెం. 12561) ఏసీ కోచ్‌లకు సంబంధించిన 73 కిటికీ అద్దాలను ధ్వంసం చేశారు. ఈ ఘటన రైలు ప్రయాణికుల్లో భయాందోళనలు కలిగించింది. ఈ విధ్వంస ఘటనకు సంబంధించిన విచారణ చేపట్టిన తూర్పు మధ్య రైల్వే రైల్వే రక్షణ దళం (ఆర్ పి ఎఫ్) తక్షణమే స్పందించి, రైల్వే చట్టంలోని సెక్షన్లు 145(%ఎ), 146, 153 ‌ఢ 174(ఞ%) పలు సెక్షన్ ల కింద 168/2025 ద్వారా కేసు నమోదు చేసింది. ఈ ఘటనకు బాధ్యులైనవారిని గుర్తించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. విచారణలో భాగంగా నిందితులను గుర్తించేందుకు పలు వర్గాల నుండి సమాచారాన్ని సేకరించి, సాంకేతిక ఆధారాలను విశ్లేషించారు. దర్యాప్తులో ఒక మైనర్ నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. అతను తన నేరాన్ని అంగీకరించి, పశ్చాత్తాపం వ్యక్తం చేశాడు. ఇప్పటికీ విచారణ కొనసాగుతుండగా, ఇలాంటి మరిన్ని విధ్వంస ఘటనలకు పాల్పడిన ఇతర వ్యక్తులను గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు రైల్వే రక్షణ దళం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. రైల్వే ఆస్తి ఒక జాతీయ సంపద. దీన్ని ధ్వంసం చేయడం నేరం. ప్రయాణికుల భద్రతను పకడ్బందీగా అమలుచేసేందుకు, రైల్వే రక్షణ దళం రాష్ట్ర ప్రభుత్వం మరియు జీ ఆర్ పి అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటూ భద్రతా చర్యలు ముమ్మరం చేసింది. ప్రయాణికుల భద్రతను సమర్థవంతంగా పరిరక్షించడానికి అంకితభావంతో పని చేస్తున్న రైల్వే రక్షణ దళం (ఆర్ పి ఎఫ్ ), రైల్వే ఆస్తిని ధ్వంసం చేసే దుండగులపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించదు. ప్రజలకు విజ్ఞప్తి: రైలు ప్రయాణ భద్రతను భంగం కలిగించే విధ్వంసకార్యాలకు పాల్పడకండి. చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు దూరంగా ఉండండి.

# పోలేపల్లి ఎల్లమ్మ తల్లిని దర్శించుకోనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి:

-మొదటిపేజీ తరువాయి

అన్నారు.



త్రాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య సౌకర్యాలు భక్తులకు 24 గంటలపాటు అందుబాటులో ఉంచాలి.

జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అదనంగా బస్సులు ఏర్పాటు,

పోలీసు శాఖ బందోబస్తు ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షణ చేపడుతుందన్నారు.

శుక్రవారం కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం, పోలె పల్లి గ్రామం ఎల్లమ్మ జాతర నిర్వహిస్తున్నందున జిల్లా ఎస్ పి నారాయణ రెడ్డి, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్,అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్ లతో కలిసి సంబంధిత అధికారులతో ఆలయ ప్రాంగణ మందిరంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... తేదీ 21-2-2025 నాడు రాష్ట్ర ముఖ్య మంత్రి రానున్న నేపథ్యంలో పూర్తి స్థాయి లో ఏర్పాట్లు చేయాలన్నారు. వారం రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నందున జాతరకు వచ్చే సుమారు లక్షకు పైగా వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతూ పర్యవేక్షణ చేపట్టాలన్నారు.

జాతర నిర్వహణపై రోజువారీగా సమీక్షించుకుంటూ ముందుకు పోవాలన్నారు

నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని, అవసరమైతే జనరేటర్ను ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ అధికారులకు సూచించారు.

వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అత్యవసరమయ్యే మందులు అందుబాటులో ఉంచుకోవాలని, డాక్టర్లు, వైద్య సిబ్బంది భక్తులకు నిరంతరం సేవలందిస్తూ 24 గంటలు అందుబాటులో ఉండాలన్నారు. శానిటేషన్ విస్తృతంగా చేపట్టి బ్లీచింగ్ చేయించాలని, త్రాగునీరు క్లోరినేషన్ చేయించాలని, దోమల నియంత్రణకు ఫాగింగ్ చేపట్టాలన్నారు. భక్తుల కొరకు ఆర్టీసీ అధికారులు అదనంగా బస్సులను వేయాలన్నారు. నాలుగు పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలనీ, ఇంజనీరింగ్ శాఖ అధికారులు ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. దైవ దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా బార్ కేడింగ్ చేపట్టాలన్నారు. ఆర్చి నుండి దేవాలయం వరకు రోడ్డు లేవలింగ్ పనులు చేపట్టాలని, జాతరకు సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు త్రాగునీరు, మొబైల్ టై లెట్స్ ఏర్పాటు చేయుటకు ప్రణాళిక లు సిద్ధం చేయాలన్నారు. కంట్రోల్ ఏర్పాటు చేయాలనీ, పోలీస్, రెవిన్యూ, పంచాయతీ, వైద్య ఆరోగ్య, విద్యుత్, షిఫ్ట్ లవారీగా సిబ్బంది ని ఏర్పాటు చేయాలన్నారు. జాతర నిర్వహిస్తున్న వారం రోజులు ఆలయం విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా కనిపించాలని, ఆలయ ప్రాంగణమంతా లైట్లు ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.అనంతరం హెలిప్యాడ్, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఎలమ్మ అమ్మ వారిని దర్శనం చేసుకున్నారు. ఈ సమన్వయ సమావేశంలో కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, దేవాలయం ఇ ఓ రాజేందర్ రెడ్డి,, చైర్మన్ జయరాం డి పి ఓ, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ, , సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

# మేడిగడ్డ మర్డర్...

**కరీంనగర్ :** తెలంగాణలో దారుణం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నాగవల్లి సరళ భర్త రాజ లింగమూర్తిని కత్తులతో విచక్షణ రహితంగా దాడి చేసి చంపేశారు గుర్తు తెలియని వ్యక్తులు. ఆసుపత్రికి తీసుకెళ్లే లోపు ఆయన మృతి చెందాడు. మేడిగడ్డ ప్రాజెక్టులో అవినీతి జరిగిందని మాజీ సీఎం కేసీఆర్‌తోపాటు పలువురిపై భూపాలపల్లి కోర్టులో పిటిషన్ వేసిన వ్యక్తి రాజలింగమూర్తి. దీంతో మూర్తి హత్య వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. బీఆర్ఎస్ పెద్దలే రాజలింగమూర్తిని హత్య చేయించారంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. అసలు నిజం ఏమిటన్నది విచారణలోనే తేలనుందిమేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని కేసు వేసిన భూపాలపల్లికి చెందిన 47 ఏళ్ల రాజలింగమూర్తి. కోర్టు అప్పట్లో కేసీఆర్, హరీష్‌రావుకు నోటీసులు జారీ చేసింది. దీంతో లింగమూర్తి పేరు తెలుగులోకి వచ్చింది .బుధవారం రాత్రి రాజలింగమూర్తి దారుణహత్యకు గురయ్యాడు. ఆయనను హత్య చేయడానికి కారణమేంటి? రాజకీయ కక్షలే కారణమా? ఏమైనా భూతగాదాలు ఉన్నాయా? ఇవే ప్రశ్నలు చాలామందిని వెంటాడుతున్నాయి. ఈ వ్యవహారంపై రకరకాల వార్తలు వెలుగులోకి వస్తున్నాయి.బుధవారం రాత్రి దాదాపు ఏడున్నర గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు రాజలింగమూర్తిపై దాడి చేశారు. తమతో తెచ్చుకున్న కత్తులు, గొడ్డళ్లతో ఆయన్ని అత్యంత దారుణంగా నరికి చంపారు. ఈయనపై గతంలో భూతగాదాల కేసులు నమోదయ్యాయి. హత్యకు సంబంధించి రకరకాల కారణాలు బయటకు వస్తున్నాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు.రాజలింగమూర్తి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నాగవెల్లి సరళ భర్త. 2019లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో భూపాలపల్లిలోని 15వ వార్డు నుంచి ఆమె బీఆర్ఎస్ తరఫున కౌన్సిలర్‌గా గెలుపొందారు. ఏం జరిగిందో తెలీదుగానీ కొద్దినెలల తర్వాత నాగవెల్లి సరళను కారు పార్టీ బహిష్కరించారు.బాధితుడి కుటుంబ సభ్యులు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం రాజలింగమూర్తి తన స్వగ్రామం జంగేడులో సోదరుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లాడు. టూ వీలర్స్‌పై భూపాలపల్లికి తిరిగి వస్తున్నాడు. అయతే తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఎదురుగా రోడ్డును దాటుతున్న సమయంలో దాదాపు ఐదుగురు గుర్తు తెలియని వ్యక్తులు క్యాంపులు ధరించి ఆయన్ని చుట్టుముట్టారు. పలు ప్రశ్నలు లేవనెత్తారని తెలుస్తోంది.ఈ క్రమంలో వాళ్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పట్టరాని కోపంతో తమతో తెచ్చుకున్న కత్తులు, గొడ్డళ్లతో రాజలింగమూర్తిని నరికి చంపేశారు దుండగులు. రక్తపు మడుగులో ఆయన పడిపోయాడు. బలమైన కత్తిపోట్ల కారణంగా పేగులు బయటకు వచ్చాయి. తలకు బలమైన గాయం అయ్యింది. హత్య విషయం తెలియగానే స్థానికులు ఆయన్ని వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు డాక్టర్లు వెల్లడించారు.రాజలింగమూర్తి హత్యపై ఆయన కుటుంబసభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీనివెనుక మాజీ ఎమ్మెల్యే , మాజీ సర్పంచి , వార్డు మాజీ కౌన్సిలర్ కారణమని ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని రాజలింగమూర్తి భార్య సరళ, కుటుంబ సభ్యులతో కలిసి పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో రాత్రి బైఠాయించారు.

# హామీల పేరుతో రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- రైతులతో కలిసి బిజెపి నాయకులు ధర్నా**

**- ఏవో కు వినతిపత్రం సమర్పణ**

అడ్డాకుల. ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)

హామీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్నదని బిజెపి మండల నాయకులు ఆరోపించారు. గురువారం రైతులతో కలిసి అడ్డాకుల మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయలేదని, క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇవ్వలేదని, రైతు బంధు ఎకరాలకు 15 వేల రూపాయలు ఇస్తామని మోసం చేసిందని గుర్తు చేశారు. చాలామంది రైతులకు రైతు బంధు సాయం అందక వ్యవసాయ అధికారి, మండల రెవెన్యూ అధికారుల కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకపోతే భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరపున ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడించి రైతులతో కలిసి ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం వ్యవసాయ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గట్టు



మల్లేష్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు బొక్కల పల్లి సురేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు కందూరు రమేష్, నాయకులు పిల్లి సూర్య నారాయణ, చెన్న గౌడ్, బుచ్చన్న యాదవ్, రాంబాబు, చెన్నకేశవులు, అశోక్ రెడ్డి, సుందరయ్య, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు యాదవ్, రాజేష్ రెడ్డి, మల్లికార్జున్ , ధర్మారెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, భాస్కర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, గోవిందు, రాజేందర్, కృష్ణ యాదవ్, రాఘవ రెడ్డి, బాలస్వామి, గోవిందు, పికలమ్మ, హరికృష్ణ, నాగరాజు, శివ, రవి, రవీందర్ చారి, శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో పంచాయతీరాజ్ శాఖ ను కలిసిన సిపిఐ,మ్మెల్యే న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు

**-గద్వాల జిల్లాలో పారిశుద్ధ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకునే నాధుడే లేదు**

**-పారిశుద్ధ కార్మికులకు 6 నెలల వరకు జీతాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారు**

**-ప్రతి కార్మికునికి 19500 వేతనాలు ఇవ్వాలి**

గద్వాల (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 20:

హైదరాబాద్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచి వాలయం లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్‌ని మర్యాద పూర్వకం గా కలిసి వినతి పత్రం అందజేసిన, సిపిఐ,మ్మెల్యేన్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు అనంతరం వారు మాట్లాడుతూ. జోగులబ గద్వాల జిల్లాలో గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడం జరిగింది.ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్లకు దాదాపుగా ఒకటి నుండి ఆరు నెలల వరకు పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని కోరడం





జరిగింది.ప్రతి నెల 5వతారీఖు లోపు జీతాలు ఇవ్వాలని కోరడమైనది, జీవో నెంబర్ 60 ప్రకారం వేత్తనాలు ఇవ్వాలని అలాగే నెలకు 19.500 జీతాలు ఇవ్వాలని కోరారు గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు ఉద్యోగ భద్రత,ఆరోగ్య బీమా,ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని కోరారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన మల్టీజోన్ -2 ఐజిపి సత్యనారాయణ ఐపీఎస్





నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి20:

నారాయణపేట జిల్లాలో తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి పర్యటన సందర్భంగా గురువారం రోజు మల్టీజోన్-2 ఐజిపి సత్యనారాయణ ఐపీఎస్ జోగులాంబ జూన్-7 డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ ఐపిఎస్ జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తో కలిసి ముందస్తు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. నారాయణ పేట జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ముందుగా ఎలిప్యాడ్ నుండి పెట్రోల్ బంకు వరకు అక్కడి నుండి మెడికల్ కాలేజ్ వరకు రూట్ బందోబస్తుని పరిశీలించారు. విఐపి కాన్వాయ్ వెళ్లే సమయంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రోడ్ ఓపెనింగ్ పార్టీ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పబ్లిక్ మీటింగ్కు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మహబూబ్నగర్ మరికల్ దేవరకద్ర నుండి వచ్చే వారికి అప్పక్పల్లి శివారులో మీటింగ్ ప్లేస్ కు రైట్ సైడ్ లో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని మరియు నారాయణపేట మక్తల్ నుండి పబ్లిక్ మీటింగ్ వచ్చే వారికి అప్పగిపల్లి శివారులో మీటింగ్ ప్లేస్ కి లెఫ్ట్ సైడ్ లో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని పబ్లిక్ మీటింగ్కు వచ్చే వారు తమకు కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చేయాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే డయల్100 కి ఫోన్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# నేడు ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి: పిఎసిఎస్ చెర్మాన్ నర్సిములు

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి20:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శుక్రవారం రోజు నారాయణ పేట జిల్లాలో మెడికల్ కళాశాల ప్రారంభోత్స వానికి, బొమ్రాస్ సెట్ మండలం లోని పోలేపల్లి ఎల్లమ్మ జాతరకు వస్తున్నారు. అదేవిధంగా కోడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తిరుపతిరెడ్డి వస్తున్నారు. నారాయణ పేట జిల్లా అభివృద్ధి కోసం కృషి చేస్తున్న తరుణంలో సీఎం రేవంత్ రెడ్డికి ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం తెలపడానికి భారీ ఎత్తున అభిమానులు తరలి రావాలని మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూళ్ళ నర్సిములు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఢిల్లీ సీఎం గా నాల్గవ మహిళ రేఖ గుప్తా.

**-హర్షం వ్యక్తం చేసిన బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బి సాహితీ రెడ్డి**

జడ్చర్ల : ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)



ఢిల్లీ పీఠంపై మహిళా శక్తి రేఖ గుప్తాని ముఖ్యమంత్రిగా నియమించి నందుకుగాను మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బి సాహితి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ. ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నారి శక్తికి రేఖాగుప్త కు అభినందనలు తెలిపారు. ఆమె క్రమశిక్షణ , ముక్కుసూటిగా ఉంటారని, అకుంఠిత దీక్ష , ఆకింతభావముతో ఏ బాధ్యత ఇచ్చినా నిబద్ధతతో పని చేసే తత్వం అని కొనియాడారు. మొదటి సారి ఎమ్మెల్యేగా ఎన్నికై ఈరోజు ఢిల్లీ ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేయడం ఆమె అసామాన్య ప్రతిభకు నిదర్శనమన్నారు. బిజెపిలో సీనియర్ జూనియర్ పేచీలుండవు, వారసత్వపు హక్కులు ప్రధాన్యతలుండవని , ఎవరు పనిచేస్తున్నారు! ఎవరుపనిచేస్తారు! అని చూస్తారనడానికి ఇదే ఒక నిదర్శనం అన్నారు. ప్రపంచంలోనే నెం.1 రాజకీయపార్టి భారతీయ జనతా పార్టీ అని, ఆమె ఎంపిక వారసత్వం కాదు, జవసత్వం అని చెప్పారు. 50ఏళ్ల వయస్సున్న ఆమె తొలిసారి ఎమ్మెల్యే షాలిమార్ బాగ్ నుంచి ఎన్నికైందన్నారు. రేఖ గుప్తా ఢిల్లీ యూనివర్శిటీ స్టూడెంట్ యూనియన్ (DUSU) జనరల్ సెక్రెటరీగా, అధ్యక్షురాలి గా, ఏబీవీపీ ఫుల్ టైమ్ కార్యకర్తగా కొనసాగుతూ న్యాయవిద్య చదువుకుంది . ఢిల్లీలో రెండు సార్లు కౌన్సిలర్ తరువాత మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలు పార్టీ ఢిల్లీ విభాగం ప్రధాన కార్యదర్శి కూడా ఒకసారి ఢిల్లీ మేయర్ అభ్యర్థిగానూ పోటీపడి నేడు ఢిల్లీ నాలుగో మహిళా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం మహిళా జాతికే గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు.

# పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించండి

**టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**

**జగిత్యాల** తెలంగాణ పెన్షనర్ల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు ను టీ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో కలిసి పెండింగ్ బిల్లులు మంజూరు లో తీవ్రమైన ఆలస్యం జరగడం వల్ల తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న పెన్షనర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే 2024 మార్చి నుంచి రిటైర్ అయిన వారికి జీ.పి.ఎఫ్,గ్రాట్యుటీ,కమ్యూటేషన్,లీవ్ సాలరీ తదితర ప్రయోజనాల పెండింగ్ బిల్లులను మంజూరు చేయాల్సిందిగా కోరడం జరిగిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు..

# నూతన కమిటీ ఎన్నిక

**చేర్యాల ప్రజాజ్యోతి :**



కడవెరుగు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు మహిళల కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో పాటు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర మహిళలకు కాంగ్రెస్తో మహిళలకు అండగా నిలుస్తూ రేపు రాబోతున్న రోజుల్లో ఎలక్షన్లలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామానికి మహిళలతో కమిటీ ఏర్పాటు చేసుకొని సంక్షేమ పథకాలు మహిళల్లోకి వెళ్లేందుకు విస్తృతంగా జిల్లా వైస్ ప్రెసిడెంట్ దాసరి కళావతి మండల అధ్యక్షురాలు రేకులపల్లి విజయలక్ష్మి ఉపాధ్యక్షురాలు శెట్టి పుష్ప వీరి ఆధ్వర్యంలో కడవెరుగు గ్రామంలో మహిళలతో కలిసి నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది కమిటీ అధ్యక్షురాలుగా ఎన్నుకోబడిన ఇప్పల రజిత అధ్యక్షురాలు పిట్టల కనకవ్వ ఉపాధ్యక్షురాలు కార్యదర్శి కొమ్ముల బాలమని గ్రామ బూత్ అధ్యక్షురాలు పాముకుంట వసంత కార్యవర్గ సభ్యులు పిల్లి ఉపేంద్ర దొడ్డి మంజుల పిట్టల కనుకవ్వ కొమ్ముల లలిత గుజ్జు బుధమ్మ తదితరులు మహిళలు పాల్గొనడం జరిగింది.

# కష్టపడ్డ కార్యకర్తలకు బిజెపిలోనే సముచితస్థానం

**జగదేవపూర్: ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి)**



ఢిల్లీ రాష్ట్రానికి నూతన ముఖ్యమంత్రిగా ఆర్యవైశ్య మహిళ రేఖా గుప్తా బాధ్యతలు చేపట్టడం అభినందనీయమని బిజెపి సీనియర్ నాయకుడు బుద్ధ మహేందర్ గుప్త అన్నారు, గురువారం సిద్దిపేట జిల్లా జగదేవ పూర్ మండల కేంద్రంలో బిజెపి సీనియర్ నాయకులు బుద్ధ మహేందర్ గుప్త మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలోనే అందరికి న్యాయం జరుగుతుందని, భారత ప్రధాని మోడీ నాయకత్వంలో భారతదేశం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, ఆర్యవైశ్యులకు బిజెపిలో మంచి గుర్తింపు ఉంటుందని, కష్టపడ్డ కార్యకర్తలకు బిజెపి పార్టీలోనే గుర్తింపు ఉంటుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ జయకేతనం ఎగురవేస్తుందని, బి ఆర్ ఎస్, పార్టీ , కాంగ్రెస్ పార్టీ మాటలకే పరిమితమయ్యాయని, ప్రజా సంక్షేమ పాలన బిజెపికే సాధ్యమని, ప్రజలు బిజెపి వైపు ఉన్నారని అన్నారు. తెలంగాణలో రాబోయే కాలంలో బిజెపి అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## గ్రామ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా కొయ్యడ బాలమణి

**చేర్యాల ప్రజాజ్యోతి**



మండలంలోని పెద్దరాజుపేట గ్రామ మహిళా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షురాలి గా కొయ్యడ బాలమణి నియమితులయ్యారు . అలాగే ఉపాధ్యక్షు రాలిగా బోజ్జ మంజుల, కార్యదర్శిగా అంకని లత తో పాటుగా 12 మంది కార్యవర్గ సభ్యులు నియమితులయ్యారు. ఈ మేరకు బుధ వారం చేర్యాల మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రేకులపల్లి విజయలక్ష్మి వారికి నియమాక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ. బిఆర్ఎస్ వైఫల్యాలను ఎత్తి చూపుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండలం లోని కాంగ్రెస్ పటిష్టతకు పనిచేస్తూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడాని శక్తి వంచనగా కృషి చేయాలనీ తెలిపారు. గ్రామ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా, కార్యవర్గ సభ్యులుగా తమను నియమించి నందుకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావుకు, జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు ముద్దాం లక్ష్మి, మండల అధ్యక్షురాలు రేకులపల్లి విజయలక్ష్మికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# పిఎఫ్,ఈయస్ఐ బకాయిలు చెల్లించాలి సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి

**అలంపూర్, ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి) :**



గద్వాల మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ లో ఉన్న పది నెలల పిఎఫ్,ఈయస్ఐ బకాయిలను వెంటనే విడుదల చేసి కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ దశరథ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ లో పనిచేస్తున్న కార్మికులకు గత పది నెలలుగా పిఎఫ్, ఈయస్ఐ బకాయిలు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. పిఎఫ్ నగదును కార్మికుల ఖాతాల్లో జమ చేయక పోవడంతో కార్మికుల అవసరాల రీత్యా రిటైర్మెంట్ తర్వాత నగదును తీసుకునేందుకు అనేక అవాంతరాలు ఎదురవుతాయని అన్నారు. మరణించిన వారికి, రిటైర్మెంట్ ఐన వారికి పెండింగ్ లో ఉన్న పిఎఫ్ నగదును వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నెలనెలా వేతనాలు ఇవ్వ కుండా 3, 4 నెలలకు ఒకసారి వేతనాలు చెల్లించడం వల్ల అప్పులు చేసి కుటుంబాలను పోషించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వాటర్ సప్లై , ఎలక్ట్రీషియన్, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.10 వేల వేతనం తక్కువగా ఇస్తున్నారని,వారికి కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కొంత మంది లైన్ మెన్లు ఎలక్ట్రిషన్ లపై పెత్తనాన్ని చెలాయిస్తూ పరుష పదజాలంతో దూషిస్తున్నారని, విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు సంవత్సరానికి రెండు జతల బట్టలు, సబ్బులు నూనెలు రహదారులను ఊడ్చే పొరకలకు సంబంధించినవి సకాలంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం)పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు శివ, హెచ్.రవి కోశాధికారి మహేష్, రఘు, సహాయ కార్యదర్శులు హనుమంతు, లలితమ్మ , కమిటీ సభ్యులు నాగమణి, వెంకటేష్, రాము, పరశురాం, శివకుమార్, రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన అధికారుల బృందం





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి20:**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 21( శుక్రవారం) నారాయణపేట మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపన ప్రారంభోత్సవాలు చేసేందుకు వస్తున్న సందర్భంగా గురువారం రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ క్రిస్టినా, ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరసింహారెడ్డి, ఐ అండ్ పి ఆర్ కమిషనర్ హరీష్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించారు. సింగారం చౌరస్తాలోని హెలిప్యాడ్ స్థలాన్ని, సమీపంలోనే గల నూతన పెట్రోల్ బంక్, వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని అధికారుల బృందం పరిశీలించారు. అనంతరం మండలంలోని అప్పక్ పల్లి వద్ద సీఎం భూమి పూజ చేసే ఇందిరమ్మ ఇంటి స్థలాన్ని పరిశీలించి ఆ తర్వాత మెడికల్ కళాశాలకు చేరుకొని అక్కడ సీఎం చేతుల మీదుగా జరిగే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల వివరాలను తెలుసుకున్న అధికారులు వాటికి సంబంధించిన ఏర్పాట్లు ఎంతవరకు వచ్చాయని అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరగ కుండా సీఎం కార్యక్రమ ఏర్పాట్లు చేయాలని స్టేట్ హెల్త్ డైరెక్టర్ క్రిస్టినా అక్కడి అధికారులను ఆదేశించారు. మెడికల్ కళాశాల వద్ద జరిగే శంకుస్థాపనలు ప్రారంభోత్సవాల పై చర్చించారు. చివరగా సీఎం పాల్గొనే బహిరంగ సభ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను వారు పర్యవేక్షిం చారు. వేదిక పక్కన గ్రీన్ రూమ,వేదికపై సీటింగ్ కెపాసిటి ,వీఐపీల గ్యాలరీ తదితర వాటిపై చర్చించారు.అన్ని ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీజీ ఎమ్ ఐ డి సి సి.ఈ దేవేందర్,ఎస్ ఈ సురేందర్ రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రామ్ కిషన్, ఆర్ అండ్ బి ఎస్.ఈ,వనజా రెడ్డి, ఈ ఈ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా అబ్బ గోని అశోక్ గౌడ్ ని గెలిపించుకోవాలి

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**



పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా అబ్బ గోని అశోక్ గౌడ్ నీ గెలిగించుకోవాలని తెలంగాణ బిసి గ్రాడ్యుయేట్స్ ఫోరం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు బుస మహేష్ తెలిపారు. బూస మహేష్ మాట్లాడుతూ నిరుద్యోగుల ప్రశ్నించే గొంతుక అసెంబ్లీలో వినిపిస్తారని తెలిపారు. బీసీల కోసం అనేక ఉద్యమాలు చేపట్టినటువంటి అబ్బగోని అశోక్ గౌడ్ ఎన్నో ధర్నాలు కార్యక్రమాలు, బహిరంగ సభలు బీసీల కోసం చేపట్టారని, అనునిత్యం బిసి అనే నిదానంతో ముందుకు సావు ఉన్నటువంటి వ్యక్తి అబ్బ గోని అశోక్ గౌడ్ అని కొనియాడారు. ఆయనను గెలిపించుకున్నట్లైతే పట్టభద్రులు పక్షాన మరియు బీసీల పక్షాన నిలబడి వారి కోసం ప్రశ్నించే గొంతుగా మారుతారని తెలిపారు. ఈ సందర్భంగా మెదక్ అదిలాబాద్ కరీంనగర్ నిజాంబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా అబ్బగోని అశోక్ గౌడ్ ను గెలిపించుకున్నట్లయితే బీసీలకు న్యాయం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెల్ల సాగర్, అరవింద్, శ్యామ్, ఉమాకాంత్ రెడ్డి, పాల్గొన్నారు.

# తిగుల్ లో సమస్యల తిష్ట పట్టించుకోని ప్రత్యేక అధికారులు

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- ఇళ్ల మధ్య మురుగు కుంట
- ప్రజలకు తప్పని తంటాలు

జగదేవపూర్: ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి)

ప్రత్యేక పాలనలో పల్లెలు సమస్యలతో సతమతమవుతున్నాయి. పారిశుధ్య లోపం, తాగునీటి సమస్యలు.. విద్యుత్ దీపాలు సమస్యలు రాజ్యమేలు ఓతున్నాయి. పట్టించుకోవాల్సిన అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. కార్యదర్శులు పనిభారంతో తమకేమి తెలియదు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామంలో సుమారు ఐదు వేలకు పైగా జనాభా ఉంది. గ్రామంలో తాగునీటి అవసరం నిమిత్తం ఐదు వాటర్ ట్యాంకులు ఉన్నాయి. మిషన్ భగీరథ పథకం ప్రారంభం నుండి గ్రామంలో పంచాయతీ బోరుబావులు లేకుండా పోయాయి. మిషన్ భగీరథ నీరే దిక్కు. కాగా ఇటీవల మిషన్ భగీరథ పైపులైన్లు తరచూ మరమ్మత్తులకు గురికావడం వల్ల గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రమవుతుంది. సరిపడే తాగునీరు రావడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండకాలం దృష్ట్యా ముందుగానే నీటి సమస్య తలెత్తకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**అంధకారంలో కాలనీలు**

ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామంలో విద్యుత్ దీపాలు లేక అంధకారంలో పడి ఉన్నాయి. గ్రామంలో నెల రోజులకు పైగా ఎస్సీ, బిసి కాలనీ స్తంభాల విద్యుత్ లైట్లు రాక బజార్లు అన్నీ చీమ్మ చీకటితో దర్శనమిస్తున్నాయి. రాత్రి పూట బజారు వెంట నడవాలంటే జనం జంకుతున్నారు. అసలే ఎండకాలం ఆపై దొంగల భయం బజారు విద్యుత్ దీపాలు లేకపోవడం వల్ల దొంగతనాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. ఎస్సీ కాలనీ పూర్తిస్థాయిలో స్తంభాలకు విద్యుత్ దీపాలు లేక కాలనీ మొత్తం అంధకారంగా మారింది. గ్రామ కార్యదర్శికి చెప్పిన పట్టించుకోవడం లేదని, నిధుల కొరత కారణంగా వేయడం లేదని చెబుతున్నారని కాలనీ వాసులు



వాపోతున్నారు. వెంటనే అధికారులు స్పందించి విద్యుత్ దీపాలు వేయాలని కోరుతున్నారు.

**ఇళ్ల మధ్య మురుగు కుంట**

గ్రామంలో ఎస్సీ కాలనీ మురికి కాల్వల పరిస్థితి అధ్వాన్నంగా మారింది. గత కొన్నేళ్ల క్రితం మురికి కాల్వలు నిర్మాణం చేపట్టడంతో ప్రస్తుతం మురికి కాల్వలు ధ్వంసమై పారిశుధ్య సమస్యలు దర్శనమిస్తున్నాయి. ఎస్సీ, బిసి ఇళ్ల పక్కన గుడికుంట ఉంది. కాగా కొన్ని కాలనీల నుండి మురికి నీరు రావడం వల్ల కుంట మొత్తం మురుగునీటి కుంటగా మారింది. గతంలో వర్షం నీరు మాత్రమే కుంటలో నిల్వ ఉండేది. దీంతో ఆ నీరు మూగ జీవులకు దూప తీరేది. ప్రస్తుతం మురుగునీరు వచ్చి చేరడంతో పశువులు కూడా తాగడం లేదు. అలాగే ఇళ్లలోని చెత్త చెదారం కుంటలో వేయడం వల్ల కుంట అధ్వాన్నంగా తయారు అయింది. కుంటలో పందులు సైతం స్వైర విహారం చేస్తున్నాయి. కుంట పక్కన నుండి నిత్యం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు వెళ్లుతుంటారు. విద్యార్థులు, ప్రజలు ముక్కు మూసుకుని వెళ్లాల్సి దుస్థితి ఏర్పడింది. చుట్టుముట్టూ ఇళ్ల వారు దుర్వాసనకు ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లలోకి ఈగలు దోమలు రావడం వల్ల అనారోగ్యం బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాస్థాయి అధికారులు స్పందించి మురుగుకుంటను పూడ్చివేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య పెంచాలి

- డిఆర్‌డిఏ పీడీ జయదేవ్

జగదేవపూర్: ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి)

ఉపాధి పనులో కూలీల సంఖ్య పెంచాలని డిఆర్ డిఏ పిడి జయదేవ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని అలిరాజుపేట గ్రామంలో నర్సరీ, ఉపాధి పనులను పరిశీలించారు. అనంతరం మండల కార్యాలయంలో మండల శాఖ అధికారులు, ఈజీఎస్ సిబ్బందితో కలిసి అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలన్నారు. ప్రతి గ్రామంలో 25 మందికి తగ్గకుండా ఉపాధి పనులకు వచ్చే విధంగా ఫిల్డ్ అసిస్టెంట్లు కృషి చేయాలని తెలిపారు. మండలంలోని వంద ఎకరాల్లో ఆర్టికల్చర్ పనులను చేపట్టాలని కోరారు. అలాగే పశువుల పాకలు, పంట పొలాలకు రోడ్ల నిర్మాణ పనులు తదితర పనులను ఉపాధి కూలీలతో చేయించాలని సూచించారు. ఉపాధి పనులు జరిగే చోట కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీటి వసతి, ప్రథమ చికిత్స సంబంధించిన కిట్లు, నీడ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉపాధి పనుల వద్ద ఫిల్డ్ అసిస్టెంట్లు అందుబాటు



లో ఉండి కూలీలకు అవసరమైన వాటిని సమకూర్చాలని సూచించారు. లేని అసిస్టెంట్లపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, ఎంపీ ఓ ఖాజా మోహినిద్దీన్, ఏపీవో శైలజ, కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ను సందర్శించిన కలెక్టర్ ఎం.మనుచౌదరి

నంగునూర్ ప్రజాజ్యోతి :

జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి గురువారం నంగునూరు మండలంలోని నర్మెట్ట గ్రామంలో నిర్మాణంల ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీను సందర్శించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీలో జరుగుతున్న నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత పని జరిగింది ఎప్పటి లోగా ఫ్యాక్టరీ పనులు కంప్లీట్ అవుతాయి అని ఆరాతీశారు ఫ్రెష్ ఫ్రూట్ బంచెస్ ప్రాసెసింగ్ షేడ్స్ బాయిలర్ లు మే నెల లోపల కంప్లీట్ అవ్వాలని ఆదేశించారు , పవర్ ప్లాంట్ జూన్ మొదటి వారం వరకు పని పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని సివిల్, మెకానికల్ పనులు త్వరగా కంప్లీట్ చేసి ఫ్యాక్టరీ ను జూన్



మొదటివారంలోగా రైతులకు అందుబాటులో తేవాలని ఆయిల్ఫెడ్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, నిర్మాణ సంస్థ సైట్ మేనేజర్లను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ అధికారి సువర్ణ, ఉద్యాన శాఖ అధికారులు, నంగునూరు తహసిల్దార్ సరిత, ఎంపిడిఓ లక్ష్మప్ప తదితరులు ఉన్నారు.

## మాజీ జడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి పరామర్శ



చేర్యాల ప్రజాజ్యోతి :

మాజీ జడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జాలపల్లి గ్రామంలో వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించారు.

## రామకోటి రామరాజుకు ఘన సన్మానం

- రామకోటి సేవలు అభినందనీయం వంగపల్లి అంజయ్యస్వామి



రాయపోల్ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి

రామకోటి రామరాజు సేవలు అభినందనీయం అని వంగపల్లి అంజయ్య స్వామి అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం రేణుక ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో రామకోటి రామరాజు ఘన సన్మానం చేశారు. అనంతరం వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కాచారంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు ఆదివారం అనగా 23-02-2025 రోజున నిర్వహించే వార్షికోత్సవ వేడుకలకు రావాల్సిందిగా రామకోటి రామరాజుకు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందన్నారు. అనంతరం రామకోటి రామరాజు మాట్లాడుతూ వంగపల్లి అంజయ్య స్వామి ప్రజలను భక్తి మార్గం వైపు పయనించే విధంగా కృషి చేస్తూ ప్రతి మంగళవారం రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభిందనేయం అని ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని అన్నారు.

## ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి

ప్రజా జ్యోతి సిద్ధిపేట, కొండపాక :

కొండపాక మండలం ఎర్రవల్లి గ్రామానికి చెందిన మ్యారమైన రజిత మూడు నెలల నుండి అనారోగ్యంతో హైదరాబాదులో ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. బాధితురాలి ఆర్థిక పరిస్థితి గురించి కుటుంబ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ దృష్టికి తెచ్చారు. ఆయన స్పందించి మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి లకు విషయం తెలియజేశారు. బాధితురాలి వైద్య ఖర్చులకోసం రెండు లక్షల రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించారు. గతంలో కూడా 3 లక్షల ఎల్ఓసి అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా మ్యారమైన రజిత భర్త మల్లేశం మాట్లాడుతూ తన భార్య వైద్యం కోసం గత రెండు నెలల క్రితం మూడు లక్షల ఎల్ఓసి, గురువారం రెండు లక్షల ఎల్ఓసి మంజూరు చేయించి వైద్య ఖర్చుల భారం నుండి కాపాడినందుకు మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, బారాస కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ లకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బారాస నాయకులు జిన్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువువదులను ఆశీర్వదించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



తొగుట ఫిబ్రవరి 20( ప్రజా జ్యోతి):
తుక్కాపూర్ గ్రామానికి చెందిన బర్రెంకల రవి కూతురు మానస – కిరణ్‌ల వివాహానికి సిద్దిపేట లోని వయోల గార్డెన్‌లో హాజరై నూతన వధూవరులను చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి. తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఊళ్లేంగాలా సాయి. తుక్కాపూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బర్రెంకల స్వామి. కాంగ్రెస్ నాయకులు కాసర్ల యాదగిరి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై రైతు మృతి

రాయపోల్ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి
బోరు మోటర్ రిపేర్ చేయడానికి ట్రాన్స్ఫార్మర్ ఆఫ్ చేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కి గురై రైతు మృతి చెందిన సంఘటన రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామంలో గురువారం చోటు చసుకుంది. బేగంపేట పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండలంలో ఎల్కల్ గ్రామానికి చెందిన పిట్ల కృష్ణ (40) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. అదే గ్రామానికి చెందిన మరో రైతు నిరుడి సత్తయ్య యొక్క భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. అట్టి భూమిలో బోరు మోటర్ రిపేర్ కి రావడంతో అది బాగు చేయించడానికి మెకానిక్ ని తీసుకెళ్లాడు. బోర్ మోటార్ రిపేర్ కి విద్యుత్ సరఫరా ను నిలిపివేయడానికి ట్రాన్స్ఫార్మర్ ఆఫ్ చేయడానికి ట్రాన్స్ఫార్మర్ ను ముట్టుకోగానే ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. దగ్గరలో ఉన్న రైతులు గమనించి ద్విచక్ర వాహనంపై చికిత్స నిమిత్తం కృష్ణను హుటాహుటిన గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో గమనించిన వైద్యులు కృష్ణ అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతుడి భార్య పిట్ల లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బేగంపేట ఎస్సై మహిపాల్ రెడ్డి తెలిపారు.

## ప్రీ ఫైనల్ పరీక్షలను పర్యవేక్షించిన జిల్లా విద్యాధికారి రేణుకా దేవి

పరిగి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):



వికారాబాద్ జిల్లా విద్యాధికారి రేణుకా దేవి గురువారం జిల్లా పరిషత్ నం.1 పాఠశాల ను సందర్శించి ప్రీ ఫైనల్ పరీక్ష వ్రాస్తున్న విద్యార్థులను పర్య వేక్షించారు. విద్యార్థులకు సూచనలు చేస్తూ ప్రతి ఒక్కరూ కూడా మంచి ప్రణాళికాబద్ధమైన కార్యాచరణతో చదువు కోవాలని మంచి ఫలితాలను తీసుకురావాలని ఎవరు కూడా పరీక్షలలో నిర్లక్ష్యం చేయకుండా అందరూ ఉత్తీర్ణులు అవ్వాలని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులకు చదువులో వెనుకంజలో ఉన్న విద్యార్థులను గురించి వారు ఉత్తీర్ణులయ్యే విధంగా చూడాలని పదవ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థి కూడా ఉత్తీర్ణులయ్యేటట్లు చూడాలన్నారు. జిల్లా విద్యాధికారితో పాటు పాఠశాల ప్రధానో పాధ్యాయులు మండల విద్యాధికారి గోపాల్ పాల్గొన్నారు.

# వీరనగర్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

రాయపోల్ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి
విద్యార్థులు స్వీయ అనుభవం ద్వారా ఎంతో నైపుణ్యతను సాధిస్తారని ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి మిగతా విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారని మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. గురువారం రాయపోల్ మండలంలోని వీరానగర్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు తరగతి గదులు ఉపాధ్యా యులు చెప్పిన పాఠాలను వింటూ విద్యార్థులు పాఠ్యాంశాలపై దృష్టి సాధించారు. కాగా ఒకరోజు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బాధ్యతలను స్వీకరించడంతో విద్యార్థులు ఎంతో సంతోషంగా పాఠశాలకు వచ్చి వారి వారి విద్యాబోధనలను తోటి విద్యార్థులకు అందజేయడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ వై.ధనుష్, ప్రధానోపాధ్యాయులు జి.వర్షిణి ఒకరోజు విధులు నిర్వహించారు.మిగత ఐదవ తరగతి విద్యార్థులు టి.నందిని, బి.కీర్తన,బి. వర్షిణి, ఓ.సాత్విక్, కె.మోక్షిత్, యు.వరూధిని, బి.శ్రీలక్ష్మి, యు. నిహారిక ఉపాధ్యాయులు గా వృతి బాధ్యతలను తోటి విద్యార్థులకు విద్యాబోధన అందించారు. విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకు




రావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు పరీక్షల సమయం లో సెల్ ఫోన్లకు టీవీలకు దూరంగా ఉండి కష్టపడి చదువుకొని తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తుల కలలను నెరవేర్చాలని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శిరీష, ఉపాధ్యాయులు నవీన్ కుమార్, కవిత, సిఆర్పిలు యాదగిరి, స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాట్ ఒలంపియాడ్ జాతీయస్థాయి పరీక్షల్లో 34 మంది ఎంపిక





-శ్రీ చైతన్య పాఠశాల వేదికగా ఒలంపియాడ్ పరీక్షలలో సత్త చాటిన విద్యార్థులు
-ఎంపికైన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందిస్తున్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూర్ ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి :
వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో కొనసాగుతున్న శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయిలో నిర్వహించిన ఒలంపియాడ్ పోటీ పరీక్షలలో విజయ కేతనం ఎగరవేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ షేక్ మధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, శ్రీ చైతన్య పాఠశాలల చైర్మన్ శ్రీధర్ ,డైరెక్టర్ శ్రీవిద్యలు ముఖ్య అతిథులుగా హాజర య్యారు. తాండూరు పట్టణంలోని పాత కుంటలో కొనసాగుతున్న శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయిలో జరిగిన క్యాట్ ఒలం పియాడ్ పోటీ పరీక్షల్లో 34 మంది విద్యార్థులు విజయం సాధించడం అభినందనీ యమని తాండూరు శాసన సభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. అనంతరం శ్రీ చైతన్య పాఠశాలల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్యాలతో కలిసి విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి అభినంది ంచారు. అనంతరం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు ప్రాంతం నుండి 34 మంది విద్యార్థులు జాతీయస్థాయిలో జరిగిన క్యాట్ పరీక్షలలో ప్రతిభ కనబరిచి ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న పరిజ్ఞానాన్ని అట్టి పరిజ్ఞానాన్ని వెలికి తీయడంలో శ్రీ చైతన్య పాఠశాల ముందు వరుసలో ఉంటుంది అనడానికి ఇదే నిదర్శనం అన్నారు. విద్యార్థులు మంచి ప్రయోజ కులవ్వాలనే కళ నెరవేర్చాలనే ఉద్దేశంతోనే ఓ మంచి పాఠశాలను ఎంపిక చేసే పనిలో విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఆలోచిస్తా రన్నారు. ఇదే ఉత్సాహంతో మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావడం కోసం చదువుతోపాటు క్రీడలపై కూడ దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని చెప్పారు. పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏ జి ఎం వెంకట్, స్టేట్ అకాడమిక్ స్టేట్ కోఆర్డినేటర్ సురేష్, జోనల్ కోఆర్డినేటర్లు వీరస్వామి, తులసి, ఆఫ్రిన్, భాగ్యశ్రీలను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్నప్ప, పాఠశాల డీన్ విజయ్, సి బ్యాచ్ ఇంచార్జ్ ఇర్ఫాన, ప్రైమరీ ఇంచార్జ్ పూజ, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ అనిత, ఏవో మురళీ మనోహర్ రెడ్డి,రమేష్,సాయి ప్రసాద్ రెడ్డి, సంజీవ్, గోపాల్, షబ్బీర్, విజయ భాస్కర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంకిత సంస్థ స్టేట్ కో ఆర్డినేటర్ డానియల్ జన్మదినం

– శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్

పరిగి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):
అంకిత స్వచ్ఛంద సంస్థ స్టేట్ కో ఆర్డినేటర్ డానియల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వికారాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్ జన్మదిన వేడుకలకు హాజరై కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హైదారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లా కో ఆర్డినేటర్లు రాకేష్, బ్రహ్మం, ప్రవీణ్, సంస్థ ప్రతినిధులు విద్యాసాగర్, మోబినా, జ్యోతిక, ప్రశాంత్, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.



# పోలెపల్లి ఎల్లమ్మ బ్రహ్మోత్సవాల బందోబస్త్ ను పరిశీలించిన మల్టీ జోన్ -2,IGP V. సత్యనారాయణ, IPS ,k.నారాయణ రెడ్డి





**కొడంగల్ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి న్యూస్ :-**

నేటి నుండి ప్రారంభం అయిన పోలెపల్లి ఎల్లమ్మ జాతర బందోబస్త్ ఏర్పాట్లను మరియు తెలంగాణ ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డి శుక్రవారం హాజరవుతున్న సందర్బంగా మల్టీ జోన్ 2,IGP V. సత్య నారాయణ, IPS ,జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది, ఈ సంధర్భంగా IGP V. సత్య నారాయణ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, విస్తృత బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఈ జాతరకు హాజరయ్యే సందర్భంలో, భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టంగా నిర్వహించడం జరుగుతుంది అని IGP V. సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ హనుమంత్ రావు , పరిగి DSP శ్రీనివాస్ , కొడంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , వివిధ మండలాల ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# కరణ్ కొట్ టు బషీరాబాద్ రోడ్డును సందర్శించిన

## - చీఫ్ ఇంజనీర్ స్టేట్ ఆర్ అండ్ బి రోడ్ జె మోహన్ నాయక్ సందర్శించడం జరిగింది

**బషీరాబాద్ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ టు కరణ్ కోట్ 30 కోట్ల డబుల్ రోడ్డును గురువారం రోజు చీఫ్ ఇంజనీర్ స్టేట్ ఆర్ అండ్ బి రోడ్ జె మోహన్ నాయక్ సందర్శించడం జరిగింది. ఈ చీఫ్ ఇంజనీర్ స్టేట్ ఆర్ అండ్ బి రోడ్ జె మోహన్ నాయక్ సందర్భంలో వారు మాట్లాడుతూ కరణ్ కోట్ టు బషీరాబాద్ రోడ్డు టెండర్లు పూర్తి అవడం జరిగింది వెంటనే పనులు పూర్తి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. 30 కోట్ల నిధులతో డబుల్ రోడ్డు సుమారు 13 కిలోమీటర్లు అక్కడక్కడ రోడ్డుకు 24 కలవట్లు ఏర్పడవచ్చు అని అన్నారు. బషీరాబాద్ టు కరణ్ కోట్ మధ్యలో మెటోడుక దగ్గర 100 ఫీట్లు పొడవు ఒక చిన్న వంతెన ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. త్వరలోనే డబుల్ రోడ్డు పనులు ప్రారంభించడం జరుగుతుందని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ జి వసంత నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ వి శ్రావణ్ ప్రకాష్, డి ఈ శివకుమార్, శ్రీధర్ రెడ్డి, జేఈ శ్రావణ్ కుమార్, కాంట్రాక్ట్ హర్షవర్ధన్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, లక్ష్మి కాంత్ రెడ్డి, కన్సల్టెంట్ పివిఆర్ విజయేందర్, గ్రామస్తులు హనుమంత్ రెడ్డి, బాలకృష్ణ, అంజిల్లప్ప, భీమప్ప ,గోపాల్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ (ప్రజాజ్యోతి )20**

వైద్యులు అందుబాటులో ఉండాలి. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. జిల్లా పరిధిలోని చేగుంట మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్వహణ తీరును కలెక్టర్ పరిశీలించారు. డాక్టర్ల తోను, రోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల కు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రిని ఎల్లవేళల పరిశుభ్రంగా ఉంచాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలన్నారు. డాక్టర్ తో వివిధ రకాల వార్డులను కలెక్టర్ సందర్శించి రోగులను



పలకరించారు. ఎలా ఉన్నారు, ఎక్కడి నుండి వచ్చారు, వైద్యం అందుతున్నదా, డాక్టర్ లు వస్తున్నారా, అని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సిబ్బంది,తదితరులున్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీ కొని 10 గొర్రెల మృతి

**కొల్చారం( ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 20**

కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామ శివారులో 765 డి జాతీయ రహదారిపై నాగరాజు గౌడ్ కోళ్ల ఫారం ముందు మెదక్ దాయర వీధి కి చెందిన మల్లయ్య తన బంధువైన కురుమ శ్రీశైలం ఇద్దరు కలిసి బుధవారం అర్ధరాత్రి సమయంలో తన గొర్రెలను చిన్న ఘనపూర్ వైపు నుండి మెదక్ వైపు కొట్టుకొని వెళ్లుచుండగా అదే సమయంలో వారి వెనకాల హైదరాబాద్ వైపు నుండి వస్తున్న ఏదో గుర్తుతెలియని కారు డ్రైవర్ అతి వేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి వెనుక నుండి వెంకయ్యకు ఢీకొట్టి గొర్ల పైకి వెళ్లి గొర్లకు బలంగా ఢీకొనగా వెంకయ్యకు ఎడమ కాలుపై రక్త గాయం అయినది మరియు 10 గొర్రెలు అక్కడి కక్కడే మృతి చెందాయి మరియు కొన్ని గొర్రెలకు స్వల్ప గాయాలు అయినట్లు ఎస్సై మహమ్మద్ గౌస్ తెలిపారు. మెదక్ జిల్లా కేంద్రం నర్సి కేడు కు చెందిన మంద శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహమ్మద్ గౌస్ వెల్లడించారు.



# అంబేద్కర్ కు పూలమాల ధరింపజేసిన సంత్ సేవాలాల్ సభ్యులు



**కోడంగల్ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి న్యూస్:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు ధరింపజేసిన శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ ఉత్సవా కమిటీ బంజారా నాయకులు ఈ కార్యక్రమంలో ఉత్సవా కమిటీ అధ్యక్షుడు శివ చౌహన్, ప్రధానకార్యదర్శి తాజా మాజీ కౌన్సిలర్ శంక ర్ నాయక్, చందర్ నాయక్, రాజు నాయక్ సామ్య నాయక్, రతన్ నాయక్ ,రమేష్ నాయక్, సర్పంచ్ రాజు నాయక్, చందర్ నాయక్, చందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# సీఐఎస్ఎఫ్ లో ఏఎస్ఐ గా మనోజ్ కుమార్ రెడ్డి నియామకం

**కొడంగల్ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి న్యూస్ :**



కేంద్ర ప్రభుత్వం సిఐఎస్ఎఫ్ 2025 ఏఎస్ఐ రిక్రూట్మెంట్ లో భాగంగా కోడంగల్ మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన మనోజ్ కుమార్ రెడ్డి ఏ ఎస్ ఐ గా ఉద్యోగం సాధించడంతో తండ్రి బాలవర్ధన్ రెడ్డి, తల్లి మంజుల, పెదనాన్న బాల కృష్ణా రెడ్డిల ప్రోత్సా హంతో చదివి సిఐఎస్ఎఫ్ లో ఏఎస్ఐ ఉద్యోగం సాధించడం చాలా సంతోషంగా ఉందని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, స్నేహితులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. తండ్రి బాలవర్ధన్ రెడ్డి కొడంగల్లో కోకాకోలా డీలర్గా వ్యాపారం నిర్వ హిస్తున్నారు. తన కుమారుడు మనోజ్ కుమార్ రెడ్డి ఏఎస్ఐగా తమిళనాడు లోని అరక్ క్కోణంలో ఏఎస్ఐగా బాధ్యతలు చేపడుతున్నట్లు తెలిపారు.

# మంచి మనసున్న మహారాజ్

## -మృతి చెందిన బాలుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన బషీరాబాద్ ఎస్ఐ పి శంకర్

**బషీరాబాద్ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి**



బషీరాబాద్ మండలం కేంద్రంలో బుధవారం రోజు తాకి తాండ దగ్గర ఆర్టిసి బస్సు ఢీకొని శ్రీరామ్ అనే బాలుడు మృతి చెందడం జరిగింది, మనిషిగా పుట్టిన తర్వాత మానవత్వంలో మెలగాలి విభిన్న ప్రతిభవంతులు పట్ల దయ, సానుభూతి, చూపించాలి. వాళ్లకి చేతనైతే సాయం చేయాలి వారి పట్ల మానవత్వంలో మెలగడం వల్ల సమాజంలో గౌరవం దక్కుతుంది అందుకే ఈ నిదర్శనం వికారాబాద్ జిల్లా బషీరాబాద్ ఎస్ఐ పి శంకర్ ఆర్టీసీ బస్సు ఢీకొని బాలుడు చనిపోయిన కుటుంబ సభ్యులకు గురువారం రోజు పదివేల రూపాయలు బాలుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించడం జరుగుతుంది. కుటుంబ సభ్యులు ఎస్సైకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గొప్ప గొప్ప ధనవంతులు ఉన్నారు కానీ దానాలు చేయడంలో అందరికీ ధర్మం ఉండదు ఇట్టి విషయంపై మండల ప్రజలు మంచి మనసున్న మహారాజు అని ఎస్సైని మెచ్చుకుంటున్నారు.

## నేడు మెదక్ కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాక

- ఓటర్లతో ప్రత్యేక సమావేశం



మెదక్ (ప్రజాజ్యోతి )

ఈనెల 21వ తేదీన మెదక్ మాయ గార్డెన్స్ లో ఉదయం టీచర్స్ మరియు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటర్ల సమావేశం జరుగనుంది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి వర్యులు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్య విచ్చేస్తున్నట్లు మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ తెలిపారు. కావున ఈ సమావేశానికి పట్టబద్రులు టీచర్లు మెదక్ జిల్లా శాఖ తరఫున ప్రతి ఒక్క ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేస్తూ జిల్లా నాయకులు మండలాల అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇన్చార్జులు, మరియు మండల టీచర్స్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఇన్చార్జులు మండల పదాధికారులు అందరూ సమావేశానికి రావలసిందిగా పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఉపాధ్యాయప్రభారీ మురళి గౌడ్, పట్టబద్రుల ఎమ్మెల్సీ ప్రబారి విష్ణువర్ధన్ రెడ్డి, ఏమ్మెలన్ రెడ్డి గడ్డం కాశీ నాథ్ సతీష్ నల్లాల విజ యి.. మదు..లోకేష్ రాజు... సన్ని... ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సఫారీ కార్మికుల వేతనాలు చెల్లించాలి

- మున్సిపల్ కార్యాలయం కార్మికులను వేధిస్తున్నది
- గత ఏడు నెలలుగా జీతాలు ఇంక్రిమెంట్లు శూన్యం
- పెట్టి చాకిరి చేస్తున్న సఫాయి కార్మికులు
- సబ్బులు పరిశుభ్రత నూనెలు ఇవ్వని అధికారులు
- డిమాండ్ చెల్లించకుంటే నిరవధిక సమ్మె
- వెంటనే అధికారులు దిగి రావాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాలమణి



ప్రజా జ్యోతి రామయంపేట్

రామాయంపేట మున్సిపాలిటీలో సఫారీ కార్మికులకు గత ఏడు నెలలుగా కనీసం ఇంక్రిమెంట్ పరిశుభ్రత వస్తువులైన నూనె సబ్బులు కూడా అధికారులు అందించడం లేదని నెల రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న చైర్మన్ ఏమాత్రం పట్టించుకోవడంలేదని వారికి అందించాలని సమ్మె నిర్వా దికంగా కొనసాగిస్తామని ఆమె హెచ్చరించారు మురికిలో ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సఫాయి కార్మికులపై ప్రభుత్వ విధానాలు అధికారుల విధానాలు దారుణంగా ఉన్నాయని ఆమె అన్నారు ఏడు నెలలుగా జీతాలు ఇవ్వకుంటే కార్మికులు ఎలా జీవితం గడుపు తారని ఆమె ప్రశ్నించారు గత కార్యవర్గం చైర్మన్ ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ కూడా సఫాయి కార్మికులకు అన్యాయం చేస్తున్నారన్నారు వెంటనే దిగిరాకుంటే సమ్మె నిరవధికంగా పనులు ఆపేస్తారని ఆమె హెచ్చరించారు.

# గోవులను దొంగలించి అమ్ముతున్న ముఠా అరెస్ట్

- కోహిర్ ఎస్ఐ గోపతి సతీష్



జహీరాబాద్, ఫిబ్రవరి 20( ప్రజా జ్యోతి న్యూస్ )

సంగారెడ్డి జిల్లా కోహిర్ మండల కేంద్ర పరిధిలో గల గురువారం ఉదయం 5 గంటలకు కవేలి గ్రామ చౌరస్తాలో కూడలి వద్ద ఎస్ఐ గోపతి సతీష్ వారి సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా TS13యూబి 6281 నంబర్ గల ఆటోలో ఉన్న నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంతో కనబడడంతో వారిని విచారించగా. వారు సరైన సమాధానం చెప్పకపోవడంతో అను మానం వచ్చి ఆటో తనిఖీ చేస్తే అందులో చాకు ఐరన్ రాడ్ తో పాటు కట్టెలు ఉన్నట్లు గుర్తించారు.ఎస్సై గోపతి కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం నలుగురు నిందితులు, జహీరాబాద్ పట్టణంలో కాకుండా చిరాగ్ పల్లి గురుజ్వాడ, మద్రి, రాజి నెల్లి వంటి ప్రాంతాలలో ఆవులు గేదెలను హైదరాబాద్ తరలించి అక్కడున్న కటిక వారికి అమ్ముతున్నట్లు తెలిపారని వీరి పై హైదరాబాద్ బోయిన్ పల్లి, తిరుమలగిరి వంటి ప్రాంతాల్లో కేసు నమోదు అయినట్లు తెలిపారు. మహమ్మద్ అయూబ్ A-1 గా మహమ్మద్ వృత్తి (డ్రైవర్) ఖురేషి A-2 వృత్తి (చికెన్ షాప్ ) గౌస్ ఖాన్ A-3, వృత్తి ఆటో డ్రైవర్ A-4 అమీర్ ఖాన్ వృత్తి ఆటో డ్రైవర్ గల నలుగురు నిందితులు హైదరాబాద్ చెందిన వారిగా వారిపై పాత కేసులు కూడా ఉన్నాయని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలిస్తున్నట్లు ఎస్సై సతీష్ వివరాలు వెల్లడించారు.

# ప్రతి ఓటర్ కు స్లిప్పులు అందజేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ (ప్రజాజ్యోతి )20

ప్రతీ ఇంటికి ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ (ఓటర్ స్లిప్) అందజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హవేలి ఘన్పూర్ తహసిల్దార్ సింధూ రేణుక కలెక్టర్ ను కలిశారు. హవేలీ ఘన్పూర్ మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ ఔరంగాబాద్ లో పోలింగ్ స్టేషన్ నెంబర్ 428 లో జిల్లా కలెక్టర్ తన ఓటు హక్కుకు సంబంధించిన ఓటర్ స్లిప్ ను సంబంధిత తహసిల్దార్ ద్వారా తీసుకున్నారు .జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ. ఓటర్ స్లిప్స్ పంపిణీ పూర్తయిన తరువాత రిపోర్టు సమర్పించాలని సంబంధిత అధికారులు, తహసీల్దర్లను ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం ఓటర్ స్లిప్స్ పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని , సూచించారు . ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ మరియు ఉపద్యాయులు , తమ ఓటు హక్కును ఈనెల 27 వ తారీఖున తమ తమ పోలింగ్ కేంద్రాలలో వినియోగించు కోవాలని తద్వారా ఓటింగ్ శాతం పెరిగే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ వివరించారు. సమావేశంలో హవేలీ ఘన్పూర్ తహసిల్దార్ సింధు రేణుక సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాల్గవ తరగతి ఉద్యోగులను సంఘటితం చేయాలి

- టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్
- టీఎన్జీవో సంఘ పిలుపు మేరకు అప్రమత్తం అవ్వాలి
- నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్
- నాల్గవ తరగతి ఉద్యోగుల సర్వసభ్య సమావేశం
- నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



మెదక్ (ప్రజాజ్యోతి )

నూతన కార్యవర్గం నాల్గవ తరగతి ఉద్యోగులను సంఘటితం చేయాలని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నాల్గవ తరగతి ఉద్యోగులు ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉన్నతాధికారి నుండి మొదలుకొని చిట్టచివరి అధికారుల వరకు ప్రతి ఒక్కరికి విధి నిర్వహణలో సేవలందించి ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రశాంత వాతావరణంలో ముందుకు తీసుకెళ్లే క్రమంలో నాల్గవ తరగతి ఉద్యోగులే కీలకమన్నారు. వారి సమస్యల పట్ల టీఎన్జీవోల సంఘం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలియ జేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్, ఎన్నికల అధికారి ధనరాజ్తో కలిసి ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. అంతకు ముందు రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల సత్వర సాధనకై టీఎన్జీవో సంఘం పిలుపుమేరకు నూతన కార్యవర్గం అప్రమత్తం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా సహా అధ్యక్షులు ఎండి ఇక్బాల్ పాషా, కోశాధికారి మాణిక్యాల చంద్రశేఖర్, నాలుగో తరగతి ఉద్యోగుల రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఖాదర్ బీన్ హసన్, సహాధ్యక్షులు దాస్య నాయక్, కరస్పాండెంట్ రషీద్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు జంగం నగేష్ తదితరులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గం అధ్యక్షులుగా జలగం ప్రసాద్, కార్యదర్శిగా ఎండి రిజ్వాన్ అలీ, సహాధ్యక్షులు గా చిన్న పోచయ్య, కోశాధికారిగా చందు, ఉపాధ్యక్షులుగా షేక్ అహ్మద్, శ్రీకాంత్, ప్రసన్న కుమారి, సంయుక్త కార్యదర్శులుగా ఎం ప్రతాప్, స్వప్న, రాజేశ్వరి కార్యనిర్వాహక కార్యదర్శిగా వెంకన్న, ప్రచార కార్యదర్శి గా నల్ల పోచయ్య, కార్యాలయ కార్యదర్శిగా షేక్ ఫరీద్ హైమద్ కార్యవర్గ సభ్యులుగా సిహెచ్ నర్సింలు, పెంటయ్య,షేక్ పాషా, సిహెచ్ శకుంతల, వజ్రమ్మ, సిహెచ్ సంతోష్లు ఎన్నికయ్యారు.

# సమగ్ర సస్య రక్షణ చర్యలతో అధిక దిగుబడులు

**– క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి )20 ఫిబ్రవరి-25



సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు సాధించవచ్చు అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రైతులకు సూచించారు. గురువారం జిల్లా పాలన అధికారి క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ గ్రామ పరిసరాలలోని దదు వాయి నరసింహులు రైతు సాగు చేసిన పంట పొలాలను తానే స్వయంగా గట్లపై నడుచుకుంటూ పరిశీలించారు. ఏ పంటలు ఎక్కువగా సాగు చేస్తున్నారని రైతులను అడిగి తెలుసుకున్నారు. పంటల సంరక్షణకు తీసుకుంటున్న రక్షణ చర్యలను రైతులు ఆయనకు వివరించారు. రైతులతో కూర్చొని పంట దిగుబడి, వ్యవసాయ వివరాలను, సమస్యల గురించి రైతులతో కలెక్టర్ మాట్లాడి ఆరా తీశారు. సాగు నీటి వసతి ఎలా ఉంది. విద్యుత్ సమస్యలు ఏమైనా ఉన్నాయా. గ్రామాలలో తాగునీటి సరఫరా సరిగ్గా జరుగుతుందా. వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ దదువాయి నరసింహులు వ్యవసాయ రైతు రెండున్నర ఎకరాలు కౌలుకు తీసుకుని వరి సాగు చేయడం జరిగిందని ఆ పంటను పరిశీలించడం జరిగిందని ముఖ్యంగా జిల్లాలో వరి పంటకు పురుగు సోకి నష్టం వాటిల్లే అవకాశం ఉన్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో వరి పంటను పరిశీలించగా. సస్యరక్షణ చర్యలపై ఆరా తీయడం జరిగిందని వ్యవసాయ అధికారులు నిత్యం రైతుల మధ్య ఉంటూ తగు సూచనలిస్తూ పురుగు మందులు పిచికారి చేసి పురుగు నివారణకు చేపట్టే చర్యలు పరిస్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఎరువులు పురుగు మందులు కొరతలేదని, మండల వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల పంట పొలాలను సందర్శించి సస్యరక్షణ చర్యలు అధిక దిగుబడులు సాధించే విధానాలపై రైతులకు అవగాహన చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కోనాపూర్ వ్యవసాయ కమిటీ అధ్యక్షుడు పై ఎంక్వైరీ మొదలు

**– ఎంక్వయిరీ ఆఫీసర్ అంజయ్య ఆధ్వర్యంలో నాలుగు రోజులు**

**– 21 నుండి 25 వరకు పెట్రోల్ పంప్ ఉద్యోగులను మాజీ సొసైటీ మేనేజర్ మాజీ సభ్యులను విచారించనున్న అధికారి**

ప్రజా జ్యోతి రామాయంపేట ఫిబ్రవరి 20



రామాయంపేట మండల పరిధిలోని కోనాపురం వ్యవసాయ సొసైటీలో గతం లోపల మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి భర్త సొసైటీ సభ్యుడు మరియు ఎక్కువ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి పై రెండు కోట్ల సొసైటీ నిధులు దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలు వేతడంతోపాటు అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో విచారణ కూడా జరిపిన సరియైన న్యాయం జరగలేదని మాజీ సొసైటీ సభ్యులు ఆరోపిస్తూ ఫిర్యాదులు చేయడంతో ప్రస్తుత ప్రభుత్వం మళ్లీ విచారణ మొదలుపెట్టిందని సమాచారం ఇందులో భాగంగానే సంగారెడ్డి విచారణ కార్యాలయం నుండి అంజయ్య ఎంక్వయిరీ ఆఫీసర్ను ఎంపిక చేయడం జరిగింది అంజయ్య ఒక ప్రకటన చేస్తూ గతంలో జరిగిన ఆరోపణలు మరియు అవినీతిపై ప్రత్యేక దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు ఇందులో భాగంగా నేటి నుంచి మాజీ సభ్యులు ప్రస్తుత సభ్యుల నుండి విచారణ చేయడం 22న సొసైటీ కోనాపూర్ పెట్రోల్ బంక్ ఉద్యోగుల ద్వారా సమాచారం తెలుసుకోవడం 23న మాజీ సొసైటీ అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి మరియు సిపిఓ సొసైటీ భూపాల్ రెడ్డిలతో కూడా సమాచారం తెలుసుకోవడం జరుగుతుందన్నారు అనంతరం సమాచారం ఉదాంతమంతా ఎంక్వయిరీ కమిషనర్ కు 25వ తేదీన అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

# విశాల్‌గౌడ్ సమాజసేవకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్ అవార్డును దుబాయిలో బహుకరించిన

**– భారత ప్రభుత్వ కేంద్రమంత్రి రామదాస్ అథవలె**

**– 40 దేశాల ప్రతినిధులతోపాటు అవార్డును అందుకున్న విశాల్‌గౌడ్**

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి )




హైదరాబాదులో చేసిన సామాజిక - రాజకీయ సేవా కార్యక్రమాలకు గాను యువనాయకుడు, సేవాభావి కెపి విశాల్‌గౌడ్‌కు ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్ అవార్డును వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ భారత ప్రభుత్వ కేంద్ర మంత్రి రామదాస్ అథవలే చేతుల మీదుగా గురువారం బహుకరించింది. లండన్‌కు చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సు సంస్థ ప్రపంచ వ్యాప్తంగా 40 దేశాల్లో 2024వ సంవత్సరంలో అత్యుత్తమ సామాజిక సేవలను అందించిన వారిని దుబాయిలోని పామ్ జుమేరియా హెటెల్‌లో జరిగిన అవార్డుల బహుకరణ కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు.యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఛాంబర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి హమీద్ మొహమ్మద్ బిన్ సాలెం, దుబై వరల్డ్ ట్రేడ్ సెంటర్ కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు మాహిర్ అబ్దుల్‌కరీమ్ జుల్ఫర్, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ అడ్వోకేట్ సంతోష్ శుక్లా, మిడిల్ ఈస్ట్ అధ్యక్షుడు డా. జితేంద్ర మత్లాని, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అల్ మఖ్తూమ్ ఫౌండేషన్ ట్రస్టీ మిర్జా అల్ సాహెగ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వైమానిక దళం కార్యనిర్వాహక డైరెక్టర్ మొహమ్మద్ మాజీ, డా. బహర్ అల్ హూదీ, ఇబ్రహీం యాహూద్ మరియు ఇతరుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. కెపి విశాల్‌గౌడ్ 2010 నుంచి సుమారు ఒకటిన్నర దశాబ్దం గా హైదరాబాదు నగరంలో అనేక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ వచ్చారు. అనేక సంఘటనల్లో ఎప్పుడూ బాధితుల పక్షాన అండగా నిలుస్తూ వచ్చారు. ముఖ్యంగా ఆయన ప్రతి ఏటా వరదలు వచ్చినపుడు, కరోనా సమయాల్లో రాత్రింబవళ్ళు తన వద్ద వున్న వందలాదివాలంటీర్లు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా సేవలందించారు. వరదల్లో ఇళ్ళతో సహా నీట మునిగినపుడు వేలాది మందికి రాత్రికి రాత్రే భోజనాలను సమకూర్చడం, తాగునీటిని అందించడం, వారికి తాత్కా లికంగా దుప్పట్లు పంపిణీ చెయ్యడం, తాత్కాలిక పునరావాస కార్య క్రమాలు నిర్వహించడం వంటివి చేశారు. అయితే వీటన్నింటిని ఆయన ప్రచారానికి దూరంగా బాధితులకు అండగా నిలిచి సమ కూర్చడం జరిగింది. వీటికి సంబంధించిన వివరాలు సేకరించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్సు సంస్థ కెపి విశాల్ గౌడ్‌కు ఇంటర్నేషనల్ పక్సలెన్స్ అవార్డును బహుకరించింది.

## వరి ధాన్యం కొనుగోలు సేకరణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**– అవగాహన సదస్సులో జిల్లా పౌరసరపరా అధికారి సురేష్ రెడ్డి**





కొల్చారం ( ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 20:

పండించిన వరి విత్తనాల నాణ్యతా ప్రమాణాలు గురించి రైతులకు గురువారం ఒక రోజు అవగహన సదస్సు ను పోతం శెట్టి పల్లి రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమాని హాజరైన జిల్లా పౌర సరఫరా అధికారి సురేష్ రెడ్డి అధ్యక్షతన అవగాహానా కల్పిస్తు రైతులను ఉద్దేశించి మాట్లాడారు రైతులు పంట కొసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హార్వెస్టర్ 18-20 ఆర్పిఎంని నిర్వహించాలి మరియు బి2 గేర్లో బ్లోవర్ ఆన్లో ఉండేలా రైతులు చూసుకోవాలని ఆయన అన్నారు. పండించిన వరి కోసం నిర్వహిం చాల్సిన నాణ్యతా పరిమితి తేమ 17 శాతం, చేత తాలు 1 శాతం, మట్టిపెళ్లలు, రాళ్లు 1 శాతం, చెడిపోయినవి , రంగు మారినవి, మొలకెత్తినవి, పురుగు తిన్నవి 5 శాతం, పూర్తిగా తయారు కాని, ముడతలు ఉన్నవి 3 శాతం, తక్కువ రకం మిశ్రమం 6 శాతం ఉండేలా చూసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ అధికారి శ్వేతాకుమారి, ఏఈవోలు, రంగంపేట,పైతర , యనగండ్ల, గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## వరి కోతల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు

**-రైతులకు అవగాహన సదస్సు**

**-వ్యవసాయ శాఖ ఏడిఏ విజయలక్ష్మి**



వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 20

వెల్దుర్తి మండలంలోని రైతు వేదిక ఆవరణలో గురువారం వ్యవసాయ శాఖ ఏడిఏ విజయలక్ష్మి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని బండ పోసాని పల్లి, హస్తాల్పూర్, మన్నే వారి జలాల్పూర్, కుకునూరు, వెల్దుర్తి గ్రామాలకు చెందిన రైతులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు పంట కోత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో రామ్ శివ, ఏ ఈ ఓ మజీద్ అలీ, ఉత్తం, వందన, రేవతి, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి సమావేశాన్ని విజయవంతం చేయాలి

**- ఎమ్మెల్సీ ఓటర్లను కోరిన ఇంచార్జి ప్రభారీలు**



**కొల్చారం( ప్రజాజ్యోతి)**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మెదక్ జిల్లా కేంద్రానికి విచ్చేస్తున్న సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లు మెదక్ సమావేశం తరలి వెళ్లి విజయవంతం చేయాలని నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ప్రభారిలైన సులోచన ,పద్మావతి రెడ్డిలు కోరారు. గురువారం నాడు మండలంలోని పోతంశెట్టి గ్రామం టీ జంక్షన్ వద్ద టీచర్ ఎమ్మెల్సీ మరియు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల తో మండల అధ్యక్షుడు హరీష్ ఆధ్వర్యంలో మండల ఎమ్మెల్సీ ఇన్చార్జిలు సమావేశం నిర్వహించాం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దిశా నిర్దేశం చేశారు. మెదక్ జరగబోయే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమావేశాన్ని గ్రాడ్యుయేట్ టీచర్ల పాల్గొని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు రాజేందర్ గౌడ్, రవీందర్ గౌడ్, నాని, శేఖర్ మరియు ఎమ్మెల్సీ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## ఖాజా పూర్ పాఠశాలను సందర్శించిన తహసీల్దార్ ఉమాశంకర్



**సిర్గాపూర్ ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని ఖాజాపూర్ ఎంపీపీయస్ పాఠశాలను గురువారం తహసీల్దార్ ఉమాశంకర్ సందర్శించారు. ఎండిఎం, ఎఫ్ఆర్ఎస్ పిల్లల విద్యాప్రగతిని ప్రధానోపాధ్యాయులు మారుతి రావ్, ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల్ రికార్డులను పరిశీలించి చూశారు. పిల్లలు చాలా చురుకుగా ఉన్నట్లు గుర్తించి తహసీల్దార్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఉమా శంకర్ తో పాటు ఎంఈవో నాగారం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కడ్పల్ లో నిండు కలశాలతో మహిళల బోనాల ఊరేగింపు

**సిర్గాపూర్ ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి):**



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామంలో గురువారం గ్రామ స్థులు ప్రతి ఇంటినుండి నిండు కలశాలతో గోపాల కాల బోనాల ఊరేగింపు నిర్వహిం చారు. పాండురంగ స్వామి పల్లకి సేవ శోభాయాత్రను ఘనంగా నిర్వహి ంచారు. స్థానిక హనుమాన్ మందిరంలో అఖండ హరినామ సప్తాహం కార్యక్రమంలో కాల మహోత్సవం కార్యక్రమాన్ని కొనసాగి ంచారు. గ్రామంలో ఎటుచేసిన గోపాలా.. గోపాలా దేవకీ నందన గోపాలా అంటూ భక్తి గీతాలు ఆలపిస్తూ గ్రామ ప్రదక్షణలు చేశారు. అనంతరం ఆలయంలో పూజలు నిర్వహించారు. ప్రతి ఇంటినుండి బోనాలతో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు

**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)**

పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పసుమాముల గ్రామం గుట్టపై కొలువై ఉన్న శ్రీ సీతా రామచంద్రస్వామి దేవాలయ14వ వార్షికోత్సవ వేడుకలు పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ జెడ్పిటిసి కౌన్సిలర్లను పెద్దలను కొత్తపల్లి జైపాల్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. భక్తులు భారీ సంఖ్యలో తరలి రావడంతో ఆలయ పరిసర ప్రాంతాలు జన సంద్రాన్ని తలపించాయి,ఈ సందర్భంగా కొత్తపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని స్వామివారి కరుణ కటాక్షాలు భక్తులందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బింగీ దేవదాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు పండుగల జయశ్రీ రాజు, విద్యా



విజయేందర్,జక్కి యాదయ్య, గౌడ్ డైరెక్టర్లు పర్వత్ శ్రీనివాస్ రెడ్డి, బండ్ల గూడెం వెంకటేష్ గౌడ్, తులసి గారి బాలయ్య, సంఘీ బిక్షపతి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఇటుకల వెంకట్ రెడ్డి, కేసీ నరేందర్, ఎరుకల రాజేశ్వర్గౌడ్, బత్తుల యాదయ్య గౌడ్, పాడే జంగయ్య తదితరులు పాల్గొన్నారు, భక్తులు పసుమాముల గ్రామం నుండి కాకుండా పరిసర ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహిళా సాధికారతతోనే ఆర్థిక పరిపుష్టి : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**- ఆడపిల్లల "బంగారు" భవిష్యత్తు, ఆర్థిక సాధికారతకై పనిచేస్తున్న "మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్" యాజమాన్యానికి నా అభినందనలు.**

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి )**

బహదూర్ పల్లిలోని కెఎం.పాండు ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కాలేజ్ ఆవరణలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "మలబార్ నేషనల్ స్కాలర్షిప్ ప్రోగ్రాం" కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై 337 మంది విద్యార్థినిలకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున 26.72 లక్షల రూపాయల విలువగల స్కాలర్ షిప్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... ప్రపంచాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన సాధనం విద్య అని, ఆడపిల్ల విద్యాభివృద్ధితోనే కుటుంబం ఆర్థిక పరిపుష్టిని సాధిస్తుందని నమ్మి ఆడపిల్లల విద్యకై జాతీయ స్థాయి స్కాలర్ షిప్ కార్యక్రమాన్ని మహిళల సాధికారతకై మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారు చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 95,000 మందికి స్కాలర్ షిప్పులను అందించడం, నేడు మరో మారు మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలోని 337 మంది విద్యార్థినులకు 26.72 లక్షల రూపాయలను స్కాలర్ షిప్ రూపంలో అందించడం అత్యంత అభినందనీయమని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ఆడపిల్లల విద్యాభివృద్ధికై మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారు చేపట్టే ప్రతి కార్యక్రమానికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ




కార్యక్రమంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ జోనల్ హెడ్ షఫీబ్.కె, కూకట్ పల్లి స్టోర్ మేనేజర్ మహమ్మద్ ఇర్ఫాన్, కె.పి.హెచ్.బి స్టోర్ మేనేజర్ శ్రీనివాస్. కెఎన్, మార్కెటింగ్ హెడ్ రాకేష్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ జాయిన్ సెక్రెటరీ డాక్టర్ ఆర్. జోత్స్న రాణి, కుత్బుల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ అలివేలు మంగమ్మ, ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ షేక్ మైమూన్, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ నాగేంద్రరావు, కూకట్పల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ వెంకటయ్య, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, దుండిగల్ మాజీ కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, మల్లేష్, సీనియర్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్, మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్,మైసిగారి శ్రావణ్, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.బి నగర్ - మన్సూరాబాద్ కామినేని చౌరస్తా జంక్షన్ ను సుందరికరణ

**- జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**



మన్సూరాబాద్ డివిజన్ కామినేని చౌరస్తా వద్ద ఉన్న వైఎస్ఆర్ జంక్షన్ రింగ్ సర్కిల్ పెద్దగా ఉండడంతో నాగోల్ కు వెళ్లడానికి,డివిఎం కాలేజీ సబ్ రోడ్డుకు వెళ్లడానికి మరియు మన్సూరాబాద్ లోకి రావడానికి ప్రధానమైన జంక్షన్ ను కొంచం తగ్గించే వ్యయంతో రూ:- 60. లక్షలతో సుందరీకరణ చేస్తున్న పనులను సిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పర్యవేక్షించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గతంలో ఉన్నట్లుగానే వైఎస్ఆర్ విగ్రహం ఏర్పాటు చేసిన కామినేని చౌరస్తా సర్కిల్ ను అదే పేరుతో నామకరణం చేసుకుంటూ, ట్రాఫిక్ పోలీస్ అధికారులతో కూడా మాట్లాడి కొంచెం సర్కిల్ సైజులు తగ్గించి ఒక అద్భుతమైన ఫౌంటెన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఎన్నో నెలల క్రితం ఏర్పాటు చేసి నిర్మించుకున్న ఆక్సిజన్ పార్కును ఇప్పటివరకు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం లేదని వెంటనే జిహెచ్ఎంసి అధికారులు స్పందించి తొందరగా ఆక్సిజన్ పార్కును ప్రారంభించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యంజల జగన్, పారంద సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని చైతన్యం చేయటంలో కవుల పాత్ర కీలకం: వి.జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి):**

చైతన్యానికి కవులు, కళాకారుల పాత్ర కీలకమైన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షులు ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి ఆధ్వర్యంలో ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమం,కవి సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సమాజాన్ని నిత్యం చైతన్యవంతం చేయడానికి కవులు, కళాకారుల రచనలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో కవులు ,కళాకారుల పాత్ర గొప్పదని అన్నారు.ఒక అక్షరం లక్ష మెదళ్ల కదలికని ప్రజాకవి కాళోజీ మాటలు అందరికీ స్ఫూర్తి దాయకం అన్నారు.కదిలేది ,కదిలించేది కవిత్వమని అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉన్న కవులు,కళాకారులకు తమ వంతు సహాయ,సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాల భాగంగా కవిశ్రీ సత్తిబాబు రచించిన ప్రయాణం బాల్యం నుంచి ..అనే కవితా సంపుటిని జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.శేరిలింగంపల్లి రచయితల సంఘం ఉపాధ్యక్షుడు జేవీ కుమార్ చేపూరి తొలిపలుకులతో సభ ప్రారంభం కాగా ప్రముఖ కవి,రచయిత వసీరా కవితా సంపుటిని సమీక్షించారు.శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ మోటూరి నారాయణరావు సమన్వయంతో ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవీంద్ర బాబు అరవా నిర్వాహణలో కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈ కవి సమ్మేళనంలో శేరిలింగంపల్లి కవులు పావనేశ్వరి



నిమ్మగడ్డ సుమ చంద్ర,కొలచనవిజయభారతి, సిహెచ్ ఉషారాణి రావినూతల జగదీశ్వరి,డాక్టర్ రమ్య స్వరూప్,ముడుంబై మంజుల రాణి,మల్కని విజయలక్ష్మి, చంద్ర ప్రకాష్ గుప్తా ,శ్రీ విశ్వనాథ రెడ్డి, గూండ్ల నారాయణ, మాచవోలు శ్రీధర్ రావు, భమిడిపాటి వెంకటేశ్వరరావు డాక్టర్ గోగు వెంకటేశ్వర్లు, ఎం వి చంద్రశేఖర రావు, కవిశ్రీ సత్తిబాబు లు హజరయ్యారు.. శేరిలింగంపల్లి రచయితల సంఘం కోశాధికారి భీమా శ్రీనివాస్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.ఈ కార్యక్రమంలో. స్థానిక కాంగ్రెస్ నాయకులు యం.రఘునందన్ రెడ్డి, ఉరిటి వెంకట్రావు, ప్రభాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాహా సే ఇండియా 2025 చాలా ప్రత్యేకం





**– నిర్వాహక కమిటీ అధ్యక్షుడు బాలరాజు సుబ్రహ్మణ్యం**

**హైదరాబాద్, 20 ఫిబ్రవరి 2025:**

'బాహ సే ఇండియా 2025' చాలా ప్రత్యేకం అని బాహ సే ఇండియా నిర్వాహక కమిటీ అధ్యక్షుడు బాలరాజు సుబ్రహ్మణ్యం తెలిపారు. సొసైటీ ఆఫ్ ఆటోమోటివ్ ఇంజినీర్స్ (ఎస్ఏఈ), శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ సహకారంతో ఎస్ఏఈ బాహ సే ఇండియాతో కలిసి నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక అంతర్ కళాశాలల 'బాహ సే ఇండియా 2025' ఈవెంట్ వివరాలు తెలిపేందుకు హైదరాబాద్‌లోని ది ప్లాజా హోటల్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది బాహ సే ఇండియా పద్దెనిమిదో సంచిక అన్నారు. ఇప్పుడు పదో వార్షికోత్సవాన్ని పూర్తి చేసుకుంటుందని చెప్పారు. 2015లో కేవలం 8 జట్లతో ప్రారంభమైన ఈ బాహ సే ఇప్పుడు 85 పైగా జట్లు పోటీ పడే స్థాయికి ఎదిగిందన్నారు. ఈ 'బాహ సే ఇండియా 2025' మెదక్ జిల్లా నర్సాపూర్‌లో గల బీవీ రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో 20 నుంచి 25వ తేదీ వరకు జరుగుతుందన్నారు. మొదట్లో ఒకే ఒక విభాగంలో పోటీ మొదలైందన్నారు. ఇప్పుడు అనేక విభాగాలను కలిగి ఉన్న బహుముఖ వేదికగా రూపాంతరం చెందిందన్నారు.ఈ సందర్భంగా బీవీ రాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ) తరఫున శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి ఆదిత్య విస్సం మాట్లాడుతూ బాహసే ఇండియా ఎప్పుడూ యువ ఇంజినీరింగ్ ప్రతిభకు గొప్ప వేదిక అన్నారు. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌కు రెండోసారి ఆతిథ్యం ఇవ్వడం గర్వంగా ఉందన్నారు. ఈ ఏడాది ఈ బాహ సే 85 పైగా జట్లతో గరిష్ట స్థాయికి చేరుకుందన్నారు. ఇది నిజంగా అద్భుతం అన్నారు.ఈ సందర్భంగా బీపీసీఎల్ హైదరాబాద్ టెరిటరీ మేనేజర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ బాహ సే ఇండియాతో బీపీసీఎల్ భాగ స్వామ్యం అద్భుతమన్నారు. ఇండియా స్థానిక, జాతీయ స్థాయిలో ప్రాచుర్యంలోకి తీసుకువచ్చేందుకు మాకు అండగా ఉన్న మీడియా మిత్రులకు బీపీసీఎల్ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆటోలివ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ శివకుమార్ సుధాచంద్రన్‌ను సేఫ్టీ అంబాసిడర్‌గా, దీప్తి సింగ్‌ను డైవర్సిటీ అంబాసి డర్‌గా నియమించారు. బాహ సేఇండియాలో డైవర్సిటీ ప్రధాన సూత్రాల లో ఒకటిగా నిలుస్తుందని తెలిపారు. మహిళా ఇంజినీర్ల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు, ప్రోత్సహించేందుకు ఈవెంట్ విశేష కృషి చేస్తుందన్నారు.ఈ సందర్భంగా రెనాల్ట్ నిస్సాన్ టెక్నాలజీ, బిజినెస్ సెంటర్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ (హ్యూమన్ రిసోర్సెస్) సిమోనా అడెలినా పోపోవిసీ మాట్లాడుతూ రెనాల్ట్ నిస్సాన్లో డైవర్సిటీ, సమానత్వం, అంతర్గతతను ప్రోత్సహించడానికి నిబద్ధతతో ఉన్నామన్నారు. గడచిన కొన్ని సంవత్సరాలుగా బాహ సే పోటీల్లో మహిళా ఇంజినీర్ల భాగ స్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ. మోటార్ స్పోర్ట్స్, మొబిలిటీ రంగంలో ముందుకు రావడానికి ఉత్సాహ పరుస్తున్నామని చెప్పారు. ఈ ప్రయత్నం లో భాగంగా 'ఆల్ గర్ల్స్ టీమ్ అవార్డ్' ద్వారా బాహ సే మహిళా ఇంజినీర్ల వినూత్న ఆలోచనలు, పట్టుదల, ప్రతిభను గౌరవించడం మాకు గర్వకారణంగా ఉందన్నారు. బాహ సే ఇండియా పోటీదారులు తమ ప్రతిభతో రానున్న తరాలకు మార్గదర్శకుల వుతుండటం చూస్తున్నామ న్నారు. బాహ సే ఇండియా ఉన్నత విద్యార్థులు రెనాల్ట్ నిస్సాన్ టెక్లో కీలక పాత్రలు పోషిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా బాహ సే ఇండియా కన్వీనర్ వినోద్ కుమార్ బాలసుబ్రమణియన్ మాట్లాడుతూ బాహ సే ఇండియా ఒక పోటీ మాత్రమే కాదన్నారు. ఇది యువ ఇంజినీర్లు తమ అభిరుచిని వృత్తిగా మార్చుకునే ప్రేరణాత్మక వేదిక అన్నారు. హెచ్ఆర్ మీట్ ద్వారా విద్యార్థులను పరిశ్రమకు అనుసంధానించే ఒక వేదికగా రూపొందించామని చెప్పారు. తద్వారా తగిన నైపుణ్యాలు, అవకాశాలతో తమ వృత్తిలో ముందుకెళ్లగలు గుతారని తెలిపారు. ఈ ఈవెంట్‌లో పాల్గొనే జట్లు విజయం సాధించేందుకు వివిధ దశల్లో కఠినమైన పరీక్షలు కలవు. మొదటి రోజు సాంకేతిక నిర్ధారణ, బ్రేక్ టెస్ట్ ఉన్నాయి. తదుపరి దశలో డైనామిక్ ఈవెంట్స్ కలవు. యాక్సిలరేషన్, మాన్యువరబిలిటీ, స్లెడ్-పుల్, సస్పెన్షన్, ట్రాక్షన్ ఉన్నాయి. తదుపరి ఈవెంట్స్ ఫైనల్స్ ఇందులో డిజైన్, సీఏఈ (కంప్యూటర్ ఎయిడెడ్ ఇంజనీరింగ్), ఖర్చు విశ్లేషణ, విక్రయ ప్రదర్శన, స్థిరత వినూత్నత ఉన్నాయి.నాట్రాక్స్ పితాంపుర్‌లో నిర్వహించిన ఎం బాహ సే, హెచ్ బాహ సే విభాగాల గ్యాసోలిన్, హెచ్సీఎన్జీ-పవర్డ్ బగ్గీల కోసం జరిగిన ఫేజ్ 3 ఘన విజయం సాధించింది. 60 పైగా జట్లు పాల్గొన్న ఈ ఈవెంట్‌ను భారత రోడ్డు రవాణా, హైవే మంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించారు. భారతదేశంలో మొట్టమొదటి హెచ్సీఎన్జీ-పవర్డ్ బగ్గీకి ఫ్లాగ్ ఆఫ్ చేశారు. ఇప్పుడు దృష్టి ఈ బాహ సే విభాగంపై కేంద్రీకృతమైంది. ఇది దేశవ్యాప్తంగా ప్రతిభ గల విద్యార్థులను ఒకచోట చేర్చి, ఆల్-టెర్రైన్ వెహికిల్స్ (ఏటీవీల) రూపకల్పన, తయారీ నైపుణ్యాల ను ప్రదర్శించేందుకు అద్భుత వేదికను అందిస్తుంది. ఈ ఈవెంట్‌లో గ్లోబల్ ఆటోమోటివ్ దిగ్గజాలు వోల్వో, డైమ్లర్, ఏవీఎల్, అల్టైర్, టాటా మోటార్స్ తదితర ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయి.

## సిబిల్ స్కోర్ ఉంటేనే రైతులకు పంట రుణాలు ఇస్తామంటున్న బ్యాంక్ అధికారులు..

**-రైతులను వేధిస్తున్న బ్యాంకు అధికారులు..**

**-బ్యాంకు వద్ద రైతుల ఆందోళన**



**మాసాయిపేట్ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 20**

రుణమాఫీ పూర్తయిన రైతులకు తిరిగి పంట రుణాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న బ్యాంకు మేనేజర్ పై చర్య తీసుకోవాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. మాసాయిపేట మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ వద్ద రైతులతో కలిసి అఖిలపక్ష నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల లోపు రుణమాఫీ అయిన రైతులకు తిరిగి రుణాలు ఇవ్వకుండా సిబిల్ స్కోర్ ఉన్న రైతులకు మాత్రమే రుణాలు ఇస్తామని, బ్యాంకు మేనేజర్ ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఉన్న పంట రుణాలే కాకుండా ఇతర రుణాలను కూడా చెల్లించాలని రైతులను ఇబ్బంది పెడుతున్నారని వారు ఆరోపించారు. కెనరా బ్యాంకులో పెద్ద ఎత్తున అవకతవకలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి కెనరా బ్యాంకు ద్వారా రైతులకు రుణాలు అందే విధంగా చూడాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగేందర్ రెడ్డి, ఉదండపురం నరసింహులు,వేణు, పవన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మండల సమాఖ్య కార్యాలయంలో ఆరోగ్య శిక్షణ సదస్సు.



**వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 20**

వెల్దుర్తి మండల సమైక్య కార్యాలయంలో మండల సమైక్య అధ్యక్షురాలు నవనీత ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహిం చారు. వివో ఏ లకు, గ్రామ సంఘం ఆఫీస్ బేరర్ లకు, గ్రామ సంఘం సబ్ కమిటీ మెంబర్లకు ఆరోగ్యం, పోషణ, పారిశుద్ధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, జెండర్ అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి స్వయం సహాయక సంఘం ద్వితీయ సమావేశాలు నిర్వహించుకొని చర్చించు కోవాలని సూచించారు. పలు అంశాల పై ఆరోగ్యమే మహాభాగ్యం, ఆహారంతో ఆరోగ్యం, పోషకాలు నష్టపోకుండా వంట చేసే పద్ధతులు, పిల్లలు పోషణ, రక్తహీనత, పిల్లల పోషణకు పాటించే పద్ధతులు, చేతుల పరిశుభ్రత, సమతుల్య ఆహారం, చెత్త నివారణ పర్యావరణ పారిశుధ్యం మొదలగు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు . స్వయం సహాయక సంఘాలు ప్రతినెల ద్వితీయ సమావేశాలు నిర్వహించుకొని, పై అంశాలపై అవగాహన కల్పించాలని ఆమె కోరారు . ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రమీల, కోశాధికారి శ్యామల, ఏపీఎం శంకరయ్య, సీసీలు, వైద్య సిబ్బంది కృష్ణవేణి, లలిత, అంగన్వాడి సూపర్వైజర్ వరలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, వివో ఏలు, గ్రామ సంఘం ఆఫీస్ బేరర్లు, సబ్ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

## ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీ వ్యక్తికి స్వల్ప గాయాలు.

మోమిన్ పేట్. ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి



ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని వ్యక్తికి గాయాలైన ఘటన మోమిన్ పేట్ మండల పరిధిలోని బూరుగుపల్లి బస్టాండ్ దగ్గరలో జరిగింది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎదురెదురుగా వస్తున్న రెండు వాహనాలు ఢీకొని వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి చికిత్స నిమిత్తం 108 వాహనంలో సదాశివపేట్ హాస్పిటల్‌కు తరలించడం జరిగిందని స్థానికులు తెలిపారు. గాయ పడిన వ్యక్తి చంద్రయన్ పల్లి గ్రామానికి చెందిన కోస్గి తేజ అని స్థానికులు తెలిపారు వ్యక్తి ఆరోగ్య పరిస్థితి తెలియాల్సి ఉంది

## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎన్.టి.ఆర్ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని అభినందించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి )



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద ఎన్.టి.ఆర్ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. ఎన్.టి.ఆర్ నగర్ అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం కృషిచెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆమంచి శ్రీహర్ష, కాలనీ అధ్యక్షులు రెడ్డిపల్లి సుధాకర్, ఉపాధ్యక్షులు లక్ష్మి, కాలప్ప,ప్రధాన కార్యదర్శి ఉదయ్ కుమార్, కోశాధికారి బైపునేని మోహన్, .ప్రశాంత్ కుమార్, కోటేష్ యాదవ్, ప్రవీణ్ చారి పాటు తదితరులు పాల్గొన్నారు.

## నియమితులైన వారికీ శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ కమిటీ లేబర్ సెల్ (టీపీసీసీ ) అధ్యక్షులుగా కావాలి గోపాల్ ముదిరాజ్ మరియు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ లేబర్ సెల్ (టీపీసీసీ ) జనరల్ సెక్రటరీ గా కర్నల ఉపేందర్ రెడ్డి నియమితులైన సందర్భంగా ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం హన్మంతన్న శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి నీ దర్శించుకున్న రాగం అనిరుద్ యాదవ్ దంపతులు

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):



శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రథమ కుమారుడు రాగం అనిరుధ్ యాదవ్, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కుమార్తె జాగృతి సాయి గార్ల వివాహము ఇటీవల జరిగిన సందర్భంగా ఇరు కుటుంబాల సభ్యులు తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి (యాదగిరిగుట్ట) శ్రీశ్రీశ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకుని నూతన వధూవరులతో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. అనంతరం కొమురవెల్లిలోని మల్లన్న స్వామి వారి ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని నూతన వధూవరులకు స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇరు కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

# సంక్షేమ సంఘాలు కాలనీ అభివృద్ధికి పట్టుకొమ్మలు

**- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

కూకట్ పల్లి, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి) :



సంక్షేమ సంఘాలు కాలనీల అభివృద్ధికి ఎంతో దోహ పడతాయని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగం పల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగుడా పరిధిలోని ఇంద్రహిల్స్ లో జరిగిన కాలనీ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రెసిడెంట్ గా గెలుపొందిన వెంకట్ నాయక్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ కమిటీ ని ఏర్పాటుచేసుకుని కార్యవర్గ సభ్యులందరు సమిష్టిగా కలిసి పనిచేస్తూ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, మహిపాల్ గౌడ్, జి.రామారావు, నరసింహులు, కాంతారావు, బి.చందు, సతీష్, రంజిత్, రమేష్, శ్రీను, ఉరుకుందు, చిన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్య పథకాలకు విరివిగా రుణాలు ఇవ్వాలి

**- ట్రైని కలెక్టర్ మనోజ్**

**- ట్రైనీ కలెక్టర్ అధ్యక్షతన డిసిసి డిఎల్ఆర్సి సమావేశం.**

**- ఎస్సీ కార్పొరేషన్ ఎస్టీ కార్పొరేషన్ యూనిట్ల గౌండింగ్ పనులు వేగవంతం చేయాలి.**

**- స్వయం సహాయక సంఘాలకు రుణాలు విరివిగా మంజూరు చేయాలి.**

సంగారెడ్డి, ఫిబ్రవరి 20 ,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:-




ప్రభుత్వ ప్రాధాన్య పథకాలకు విరివిగా రుణాలు అందజేయాలని సంగారెడ్డి జిల్లా ట్రైనీ కలెక్టర్ మనోజ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ట్రైని కలెక్టర్ మనోజ్ అధ్యక్షతన జిల్లాస్థాయి బ్యాంకర్స్ కమిటీ (డిసిసి) డిఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్బిఐ ఏజీఎం దేబోజిత్ బారువా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్యాంకర్ల ను ఉద్దేశించి ట్రైనీ కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో, డిసెంబర్ 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ బ్యాంకుల ద్వారా అందజేసిన వ్యవసాయ ,వ్యవసాయేతర రుణాల వివరాలు, ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన యూనిట్లు, గ్రౌండింగ్ అయిన యూనిట్లు, మహిళా స్వయం సహాయక సంఘాలకు అందజేసిన రుణాల వివరాలు టార్గెట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రాధాన్య అంశాలకు బ్యాంకర్లు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాల కుటుంబాల్లో మార్పులు తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన యూనిట్ల గ్రౌండింగ్ పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ యువకులకు ప్రభుత్వ మంజూరు చేసిన స్వయం ఉపాధి పథకాలకు విరివిగా రుణాలు అందజేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలన్నారు. వ్యవసాయ వ్యవసాయతర రుణాలు విరివిగా మంజూరు చేయాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అన్ని రకాల రుణాలకు సంబంధం చిన టార్గెట్‌ను సకాలంలో పూర్తయ్యేలా బ్యాంకర్లు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ రీజినల్ మేనేజర్ సూర్య ప్రకాష్ యూబీఐ రీజినల్ మేనేజర్ వికాస్ కుమార్ నాబార్డ్ ఏజీఎం కృష్ణ తేజ నాబార్డ్ ఎల్డీఎం గోపాల్ రెడ్డి, సీఈవో జానకి రెడ్డి, పిడిఆర్‌డిఓ జ్యోతి, పిడి మెప్మా గీత, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ రామాచారి, సంబంధిత జిల్లా అధికారులు, వివిధ బ్యాంకు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖకు స్వాగతం పలికిన మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్

నందిగామ, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):



నందిగామ మండల పరిధిలోని చేగూర్ కన్హ శాంతి వనంకు గురువారం విచ్చేసిన తెలంగాణ మంత్రివర్యులు కొండా సురేఖకు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో చేగూర్ లో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమెను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంకాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# యువత ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధిని ఎంచుకోవడం అభినందనీయం

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి) :**



యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఆశపడకుండా స్వయం ఉపాధిని ఎంచుకోవడం అభినందనీయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. కెపిహెచ్బి డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు వరలక్ష్మి, శంకర్ దంపతులు ఆహ్వానం మేరకు వారి కుమారుడు సాయి తెల్లాపూర్ లో ఏర్పాటుచేసిన డ్రీమ్ కార్డెల్స్ (కలల ఉయల) స్టూడియో ను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని వారి కరకమలములచే స్టూడియోను ప్రారంభించారు. నేటి యువత ఉద్యోగ అవకాశాల కోసం కాలయాపన చేయకుండా స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరుచు కోవాలని, సాయి చేసినటువంటి ఈ ప్రయత్నం ఫలించాలని భవిష్యత్తులో మంచి ఫలితాలు పొంది తన కలలను నిజం చేసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వడ్డేపల్లి రాజేశ్వరరావు సాయిని అభినందించి ఆశీర్వది ంచారు. అనంతరం తమ ఆహ్వానాన్ని మన్నించి ప్రారంభోత్సవానికి విచ్చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావు ని వరలక్ష్మి, శంకర్ దంపతులు ఘనంగా సన్మానించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి కంటెస్టెంట్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి, డివిజన్ నాయకులు సులోచన, శ్రీహరి, మహేందర్, పావని, ప్రసాద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో పని చేయించడం పై కలెక్టర్ సీరియస్





**- నారాయణఖేడ్ ఆర్ డి ఓ కు విచారణకు ఆదేశించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి.**

**సంగారెడ్డి , ఫిబ్రవరి 20, ప్రజా జ్యోతిని ప్రతినిధి :-**

కంగ్టి ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల వసతి గృహంలో విద్యార్థులతో పని చేయించిన ఘటనపై సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి స్పందించారు. విద్యార్థులతో పనిచేయిస్తున్న సిబ్బందిపై కలెక్టర్ క్రాంతి ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులతో పని చేయించిన ఘటనకు సంబంధించి విచారణ జరిపి నివేదిక సమర్పించాలని నారాయణఖేడ్ ఆర్డిఓ అశోక్ చక్రవర్తి ని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో ఆర్డిఓ గురువారం కంగ్టి ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల కళాశాల వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించారు. చదువుకోడానికి వచ్చిన విద్యార్థులతో వసతి గృహంలో పని చేయించడంపై ఆర్డిఓ ఆగ్రహం వ్యక్తం చేసి, పూర్తి నివేదిక కలెక్టర్ కు అందజేయనున్నట్లు ఆర్ డి ఓ తెలిపారు.

# సరైన పత్రాలతో వచ్చి వాహనాలను తీసుకువెళ్లండి

**- వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఘట్టుమల్లు**

**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి)**

రాచకొండ కమిషనరేట్ వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో పట్టుబడి, వదిలి వేయబడిన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో ఉన్న ద్విచక్ర వాహనాల యజమానులకు వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఘట్టుమల్లు శుభవార్త చెప్పారు.వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడపడంతో చలనాలువిధించడం జరిగిందని, వాహన దారులు చలానాలు చెల్లించక పోవడంతో వాటిని తీసుకువచ్చి వనస్థలి పురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఉంచడం జరిగిందని ఈ వాహనాలకు సంబంధించిన వాహన యజమానులు సంబంధిత వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను తీసుకొని వచ్చి వనస్థలిపురం పోలీస్ స్టేషన్లో చూపించి తమ వాహనాన్ని తీసుకు వెళ్ళవచ్చునని ఆయన తెలిపారు.మరిన్ని వివరాల కోసం వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని,ఈవాహనదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వాహనాల వివరాలు క్రింద పేర్కొనబడ్డాయి :-

| S No | Vehicle Model | Registration Number | Engine number | Chassis No | Classification of Vehicle |
|---|---|---|---|---|---|
| 1 | CB SHINE | AP11AR9680 | JC36E77612370 | ME4JC36JDD7398416 | 2 |
| 2 | DISCOVER 100 | TS04ED9463 | JBZWEH26380 | MD2A14AZ0EWH05565 | 2 |
| 3 | IGNITOR COLOR: BLK | AP29BX0127 | JC59AACGL04509 | MBLJC59AACGL03707 | 2 |
| 4 | SHINE-125 COLOR: BLACK | TS07JL0339 | JC85ED2201879 | ME4JC85DFND072743 | 2 |
| 5 | HERO HONDA PASSION PLUS | AP11AA5717 | 07A08M27123 | 07A09C14202 | 2 |
| 6 | HERO HONDA PASSION PLUS | AP28AQ7137 | 06B08M48561 | 06B09C57793 | 2 |
| 7 | BAJAJ BOXER CT | AP28AG2545 | DMMBJF19645 | DFFBJF16671 | 2 |
| 8 | YAMAHA FZ | AP24AT1386 | 45S9009417 | ME145S095C2009538 | 2 |
| 9 | CT 100 | AP28AP1162 | DUMBMB48571 | DUFBMB51258 | 2 |
| 10 | HERO HONDA PASSION PLUS | AP28AQ4706 | 06A08M64401 | 06A09C37775 | 2 |
| 11 | GLAMOUR | OD18G1103 | JA06ERKGG00556 | MBLJAW103KGG01015 | 2 |
| 12 | CBZ X-TREME-ES | AP28CD6092 | KC12EBAGC16354 | MBLKC12ECAGC16748 | 2 |
| 13 | CB SHINE | AP29AS1264 | JC36E2441391 | ME4JC36DHB8153048 | 2 |
| 14 | CALIBER 115, COLOR: F RED | AP29C4790 (Online Records) | DDMBKJ25651 | DDFBKJ01492 | 2 |
| | | AP29L4790 | | | |
| 15 | BAJAJ CT100 | AP11Q3968 | DUMBME10562 | DUFBME70821 | 2 |
| 16 | HONDA ACTIVA, COLOR: SILVER | AP09AV3806 | JF08E0516048 | ME4JF085G48501771 | 2 |

# శాలివాహన (కుమ్మరి) సంఘం రాష్ట్ర ప్రచారకార్యదర్శిగా శివకుమార్

**మొయినాబాద్: ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి )**



శాలివాహన(కుమ్మరి) సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గా కుమ్మరి శివకుమార్ నియమితులయ్యారు. మండలంలోని హిమాయత్ నగర్ గ్రామానికి శివకుమార్ తెలంగాణ శాలి వాహన (కుమ్మరి) సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి గా నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు రాష్ట్ర సంఘం సభ్యులు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని సంఘం సభ్యులను అందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి ప్రభుత్వం ద్వారా వచ్చే ఫలాలు అందరికి చేకూరే విధంగా కృషి చేస్తానని శివకుమార్ ఈ సందర్భంగా తెలిపారు. తనపై నమ్మకంతో భాధ్యతలు అప్పజెప్పిన సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ పుట్టినరోజు వేడుకలు

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**



చంపాపేట్ డివిజన్ లోని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భం గా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముదిరాజ్ గోపాల్ మరియు సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మెట్టు వెంకటరెడ్డి. పుష్పం ఇచ్చి ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియ జేశారు. వారికి ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు రావాలని నిండు నూరేళ్ళ ఆయుఆరోగ్యాల తో ఆనందమైన జీవితాన్ని గడపాలని ఈ సందర్భంగా అన్నారు.

# జేఎన్టీయూహెచ్ నూతన విసి నీ కలిసి శుభాకాంక్షలు తెలిపిన జేఎన్టీయూహెచ్ ఏబీవీపీ సభ్యులు




**కూకట్ పల్లి, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి) :**

జేఎన్టీయూహెచ్ నూతన విసిగా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ టి కిషన్ కుమార్ రెడ్డిని యూనివర్సిటీ ఏబీవీపీ సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. యూనివర్సిటీకి చెందిన మాజీ ప్రొఫెసర్ వీసీగా రావడం శుభ పరిణామం అని విద్యార్థి నేతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ సభ్యులతో వీసీ పలు విషయాలు పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర నేతలు, ఏబీవీపీ రాష్ట్ర యూనివర్సిటీల కో-కన్వీనర్ నాగరాజ్, రాష్ట్ర సాంకేతిక విభాగం కన్వీనర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడాలి

**- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**




**కూకట్ పల్లి, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి) :**

పదవులు తీసుకున్న ప్రతి ఒక్కరు పూర్తిస్థాయిలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఇటీవల నియోజవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎండి సలీం బాలానగర్ లోని పార్టీ కార్యాలయంలో గురువారం బండి రమేష్ ని కలిసి పార్టీ ధ్రువపత్రాన్ని పొందారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పార్టీ పదవులు ప్రజాసేవకే వినియోగించాలని అధికార దర్పానికి కాదని సూచించారు. సలీం ను అభినందించారు. ఈ కార్యక్రమంలో యుగేందర్, మధు గౌడ్, అస్లాం, కిట్టు, భరత్, నరేందర్, రంగస్వామి, ప్రణతి, బాలరాజ్, పర్వేజ్, వెంకటేష్, తోమస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కేశంపేట ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)**



కేశంపేట మండల కేంద్రంలో బుధవారం మృతి చెందిన గంజాయి జంగమ్మ కుటుంబానికి దాతలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతురాలి కుటుంబ సభ్యులకు మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి రూ.5 వేలు, గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ గుండ్రాతి రమణ గౌడ్ రూ. 5 వేలు, తలసాని పవన్ కుమార్ రెడ్డి రూ.3 వేలు ఆర్థిక సహాయం అందజేసి కుటుంబానికి సంతానం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గంజాయి దశరథ్, తిమ్మగళ్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ మళ్ళీ సీఎం కావాలి

**- శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్**

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**



తెలంగాణలో కెసిఆర్ మళ్ళీ సీఎం కావాలి అని బీ ఆర్ ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ తిరుమల శ్రీవారిని మొక్కుకున్నట్లు వెల్లడించారు. గురువారం తిరుమల శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ పాలనపై ప్రజలు ఆగ్రహంతో వున్నారని వెల్లడించారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రేవంత్ విఫలం అయ్యారు అని తెలిపారు. కెసిఆర్ పాలనలో రాష్ట్రము అభివృద్ధిలో పరుగులు పెట్టింది అన్నారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా కేటీఆర్ చేసి చూపించారని తెలిపారు.కేటీఆర్ కృషితో ఐటీకి కేరాఫ్ గా హైదరాబాద్ మారిందన్నారు.దాన్ని కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యింది అన్నారు. రేవంత్ సర్కార్ అభివృద్ధి చేయడం మరిచి.. పర్సెంటేజ్ లపై పడ్డారు అని ఆరోపించారు.ప్రతి పనికి కమిషన్ పేరుతో వేదిస్తున్నారు అని ప్రజలు బహిరంగంగా చెప్పుకుంటున్నారు అని వెల్లడించారు.ప్రతి రంగాన్ని కుదేలు చేశారు అని విమర్శలు గుపించారు.వచ్చే ప్రతి ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ విజయం సాధిస్తుంది అని చెప్పారు. తెలంగాణలో బీ ఆర్ ఎస్ అధికారంలోకి రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు.

# క్రీడా పోటీల్లో ప్రతిభను చాటేందుకు టీకేఎస్ గొప్ప వేదిక

**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి)**




టి కె ఎస్ మెగా స్పోర్ట్స్ అనే ఆసక్తికరమైన ఈవెంట్ను గత డిసెంబర్ నెల 20, నుండి ఫిబ్రవరి14, వరకు ఎనిమిది వారాల పాటు నిర్వహించింది. క్రీడా పోటీలు పాల్గొనేవారి అద్భుత ప్రతిభను ప్రదర్శిం చేందుకు తగిన వేదికను అందించాయి,ఈ ఈవెంట్లో క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, మహిళల కోసం బాక్స్ క్రికెట్, చెస్ వంటి క్రీడలు నిర్వహించబడ్డాయి. చిన్నారుల కోసం చెస్ బ్యాడ్మింటన్ పోటీలు కూడా ప్రవేశపెట్టారు, తద్వారా చిన్న వయస్సులోనే ప్రతిభను ప్రోత్సహించడానికి అవకాశం కల్పించబడింది. రెండు నెలలపాటు ఉత్సాహభరితమైన పోటీలు నిర్వహించగా ఆటగాళ్లు అసాధారణమైన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఫిబ్రవరి14న బౌల్డర్ సల్మియా వద్ద జరిగినచివరి రోజు కార్యక్రమానికి ప్రముఖ భారత క్రికెటర్ బీసీసీఐ మాజీ సెలెక్టర్ ఎమ్మెస్ కే ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆరోగ్యాన్ని ఫిట్నెస్ను ప్రోత్సహించేందుకు ఇది గొప్ప అవకాశం గా నిలిచింది.ఈ విభాగం విశేషంగా ఆదరణ పొందింది ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడంలో ముఖ్యమైన పాత్ర పోషించింది.ఎనిమిది వారాల పాటు ఈవెంట్ను విజయవంతంగా నిర్వహించేందుకు టీకేఎస్ కమిటీ సభ్యులు స్వచ్ఛంద సేవకులు అద్భుతంగా శ్రమించారు. భవిష్యత్తులో ఇంకా ఎక్కువ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు కమిటీకి ప్రోత్సాహాన్ని అందించింది.అందరూ ఆనందంగా పాల్గొనేలా సదుపాయాలు, తగినంత,రిఫ్రెష్మెంటులు అందుబాటులో ఉంచడం ఈవెంట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.రాబోయే క్రీడా కార్యక్రమాల్లో ఇంకా మెరుగైన అవకాశాలు అందుబాటులోకి రావడం ఖాయం అన్నారు.

## నక్క వాగు నుండి ఇసుక అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు, మూడు బైకులు, హిటాచి వాహనాల స్వాధీనం సంగారెడ్డి రూరల్ ఎస్ ఐ రవీందర్

**సంగారెడ్డి , ఫిబ్రవరి 20 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**



సంగారెడ్డి జిల్లా కేంద్రం మండలం పరిధిలోని ఇస్మాల్ ఖాన్ పేట గ్రామ శివారులో గల నక్క వాగులో గురువారం బ్యాతోల్ తాండాకు చెందిన వ్యక్తులు అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు తనిఖీలు చేసి వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఇందుకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేసినట్లు సంగారెడ్డి రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ రవీందర్ తెలిపారు. నక్క వాగు వద్ద నిబంధనల విరుద్ధంగా ఇసుక తరలిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు ఆకస్మిక తనిఖీ చేసి రెండు ట్రాక్టర్లు, ఒక హిటాచి వాహనం, మూడు బైకులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసే దర్యాప్తు జరుపుకున్నట్లు తెలిపారు. ఇసుక అక్రమ రవాణా నాకు తోడ్పడుతున్న వ్యక్తులు పారిపోయారని అందుకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని త్వరలో వారిని అదుపులోకి తీసుకుంటామని సంగారెడ్డి రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ రవీందర్ తెలిపారు సబ్ ఇన్స్పెక్టర్ రవీందర్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను కలిసిన కర్కల ఉపేందర్ రెడ్డి మరియు కావలి గోపాల్ ముదిరాజ్.



**(ప్రజా జ్యోతి దినపత్రిక కొంపల్లి ఫిబ్రవరి-20).**



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లేబర్ సెల్ విభాగంలో నూతనంగా ఎన్నికైన పలువురు కుత్బుల్లాపూర్ నియోజిక వర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.మేడ్చల్ జిల్లా కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నూతనంగా ఎనుకోబడిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి కర్కల ఉపేందర్ రెడ్డి.మరియు కుత్బుల్లాపూర్ అసెంబ్లీ లేబర్ సెల్ అధ్యక్షులు కావలి గోపాల్ ముదిరాజ్.పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్.మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు కందాడి సుదర్శన్ రెడ్డితో కలిసి ముందుగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని కలిసి అనంతరం ఇంచార్జ్ కోలన్ హనుమంత రెడ్డి.తెలంగాణ విద్యాశాఖ బోర్డు మెంబర్ కందాడి జోష్నా-శివారెడ్డి.టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డిలు నూతనంగా ఎన్నికైన వారిని అభినందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి,టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు బుధవారం నాడు టి పి సి సి.సెల్ చైర్మన్ రాంభాగ్ ప్రకాష్ గౌడ్.నియామక పాత్రలను అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారిని పార్టీ గుర్తిస్తుంది అని చెప్పడానికి ఇది నిదర్శనం అని కొనియాడారు.రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు మరింతగా కష్టపడి స్థానిక ఎన్నికల్లో మున్సిపాలిటీ.పలు ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ప్రతి గ్రామాల్లో పట్టణాల్లో ఎగిరేలా చూడాలని పిలుపునిచ్చారు.నాటి నుండి నేటి వరకు కర్కల ఉపేందర్ రెడ్డి మరియు కావలి గోపాల్ ముదిరాజ్ లు పార్టీ కోసం శ్రమించారని ప్రతి ఒక్క కార్యకర్త మరింతగా కష్టపడుతున్నారని కష్టపడినా ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని ఆనందం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్ ,మాజీ సర్పంచ్ జమ్మి దేవేందర్,మాజీ ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, జయభేరి గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి,కావాలి నవీన్ ముదిరాజ్.తదితరులు పాల్గొన్నారు.

# యెన్కెపల్లి లో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ



భాగ్యనగరం లోనే అతి పెద్ద చత్రపతి శివాజీ విగ్రహం

ఔరంగజేబుకు వణుకు పుట్టించిన ఏకైక వ్యక్తి చత్రపతి శివాజీ మహారాజ్

17 ఏండ్ల వయసులోనే కత్తి పట్టిన వీరుడు చత్రపతి శివాజీ

చత్రపతి శివాజీ బావి తరానికి స్ఫూర్తిదాయకం

20 రోజులోనే అతి తక్కువ సమయంలో విగ్రహం స్థాపించిన యెన్కెపల్లి గ్రామ యువత

వీరుల జీవిత చరిత్ర మీ పిల్లల చేత చదివిస్తే వారు వీరులే అవుతారు

దద్దమ్మల్ల పెంచకండి మీ పిల్లలను శివాజీ వారసులుగా వీరుడిలా పెంచండి

శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య, గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి

**మొయినాబాద్ ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి ) :** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో నూతనంగా శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహా అవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, పాల్గొన్నారు, ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.... చత్రపతి శివాజీ జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకం కావాలని, గొప్ప మరాఠా యోధుడు, ధర్మ పరిరక్షకుడు, యావత్ భారత దేశ వీరతత్వానికి పత్రికగా కొలుచుకునే చత్రపతి శివాజీ, యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు, తను నమ్మిన ధర్మాన్ని ప్రేమిస్తూనే ఇతర మతాల పట్ల లౌకిక తత్వాన్ని చాటుతూ మొగులులపై వీర పర గ్రామాన్ని చాటిన గొప్ప పరాక్రమవంతుడు, చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు, రాబోయే రోజులలో దేశానికి సనాతన ధర్మానికి ఎలాంటి ఆపద సంభవించిన యువత ముందుండి పోరాడి దేశ ధర్మాన్ని రక్షించుకోవాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, షాబాద్ దర్శన్,చేవెళ్ల





అసెంబ్లీ ఇన్చార్జ్, పామెన బీమ్ భరత్, వక్త, ఆర్ఎస్ఎస్, విభాగ్ గోల్కొండ, పెద్ది శంకర్ జి, రాష్ట్ర కార్యదర్శులు ఉమాదేవి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు యెన్కెపల్లి కొత్తపల్లి భీమేందర్ రెడ్డి, హిమాయత్ నగర్ మాజీ సర్పంచ్ పాలగోల్ల మల్లేష్ యాదవ్, కనకమామిడి మాజీ ఎంపీటీసీ, గణేష్ రెడ్డి, బాకారం సర్పంచ్ రాఘవరెడ్డి, అజిత్ నగర్ మాజీ ఎంపీటీసీ మాణిక్యం రెడ్డి, చిలుకూరు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, చదువు రామచందర్ ముదిరాజ్, హిమాయత్ నగర్ మాజీ సర్పంచ్ మంజుల రవి యాదవ్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కావలి రమేష్ ముదిరాజ్,యెన్కెపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కుమ్మరి రాము, బిఆర్ఎస్ అధ్యక్షులు, పెండ్యాల శ్రీనివాస్, గ్రామ బిజెపి అధ్యక్షులు ముదిగొండ ప్రభాకర్ యాదవ్, ఎంగని మహేష్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు న్యాలటి రాజేష్ , డాక్టర్ మహిపాల్, న్యాలటి రాము,యెగని మల్లేష్,కుమ్మరి శివకుమార్, కటికె శ్యామ్ లాల్, ప్రవీణ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బత్తుల రాజేష్ గౌడ్, కుమ్మరి శ్రీనివాస్, మండల్ బీజేవైఎం ఉపాధ్యక్షులు డాక్టర్ అల్లం సాయికిరణ్ గౌడ్, సాయి సంకీర్త్ ముదిరాజ్, బత్తుల ప్రభాకర్ గౌడ్, అల్లం సత్యనారాయణ గౌడ్, న్యాలటి విగ్నేష్, న్యాలటి వెంకటేష్, అంద్దపురం మహేష్, కుమ్మరి మధు, కావలి ప్రశాంత్ ముదిరాజ్, వాసు, సుధాకర్ ముదిరాజ్, చీపిరి మల్లేష్ యాదవ్, కుమ్మరి సాయి కిరణ్,హరీష్ గౌడ్, శ్రీకాంత్,మోహన్. ఈదులకంటి రవి ముదిరాజ్,

# కుంట్లూరు రోడ్డులో ఘనంగా నివేదిత ఎంటర్ ప్రైజెస్,తాటి బెల్లం హెూటల్ ప్రారంభోత్సవం

**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి20 (ప్రజా జ్యోతి)**

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కుంట్లూరు రోడ్డు రిలయన్స్ స్మార్ట్ పాయింట్ ఎదురుగా బుధవారం నివేదిత ఎంటర్ప్రైజెస్ తిరునల్ వెల్లి తాటి బెల్లంకాఫీ టీ హెూటల్ ను హయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామా ప్రభాకర్ రెడ్డి,అమరాన్ బ్యాటరీస్ సంస్థ నిర్వాహకులు దీపక్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి నివేదిత ఎంటర్ప్రైజెస్ నిర్వాహకులు అరూరు వెంకటేష్, దొమ్మాటి అనిల్ కుమార్, పగిళ్ళ మహేష్ లతో కలసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వెంకటేష్ అనిల్ మహేష్ లను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నేటి యువత ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధిని కల్పించుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తమ వద్దఅన్ని వాహనాలకు నాణ్యతతో కూడిన అమరాన్ బ్యాటరీస్ ఇన్వెర్టర్స్ తక్కువ ధరలు అందుబాటులో ఉంటాయని, తిరునెలవేలి ప్రత్యేకత అయిన తాటి బెల్లం టీ, కాఫీ లభిస్తుందని, ఇది ఆరోగ్యానికి మేలు చేస్తుందని తెలిపారు. తాటి బెల్లంతో చేసిన టీ, కాఫీ ఆరోగ్యానికి చాలా మంచివిగాపేరు పొందాయని ఇవి సాధారణ చక్కెరకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా ఉపయోగ పడతాయన్నారు. ఆరోగ్యకరమైన మిఠాస తాటి బెల్లం సహజమైన చక్కెరయిన సుక్రోస్,



గ్లూకోజ్, ఫ్రుక్టోస్ ను కలిగి ఉంటుంది, ఇది శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది.జీర్ణ వ్యవస్థకు మేలు తాటి బెల్లం జీర్ణక్రియను మెరుగుపరిచే గుణాలు కలిగి ఉంది. అజీర్ణ సమస్యలతో బాధపడే వారికి ఇది ఉపశమనం కలిగిస్తుందని ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో దొమ్మాటి సునీత గోపాల్ బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు సింగిరెడ్డి మల్లీశ్వరి రెడ్డి, శుభోదయ కాలనీ అధ్యక్షుడు ఇట్టగోని నరసింహ, మాజీ అధ్యక్షుడు సారా. శ్రీనివాస్ గౌడ్,పుట్ట శ్రీరాములు, గడ్డం సత్యనారాయణ,ఈసం శంకర్,నరేష్,బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

– కుమ్మెర గ్రామం మాజీ సర్పంచ్ జూలూరు శశికళ పాండు గౌడ్

– సిసి రోడ్డు పనులను ప్రారంభించిన మాజీ సర్పంచ్



**చేవెళ్ల ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి):**

గ్రామ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని కుమ్మెర గ్రామం మాజీ సర్పంచ్ జూలూరి శశికళ పాండు గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కుమ్మెర గ్రామంలో 15 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మాజీ సర్పంచ్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరి స్తానన్నారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య కృషితో గ్రామాభివృద్ధికి నిధులు తీసుకొస్తానని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి స్థాయిలో నిర్మిస్తామన్నారు. ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుమ్మెళ గ్రామ మాజీ ఉపసర్పంచ్ కావలి శంకర్ యాదవ్, గ్రామ కార్యదర్శి కరుణాకర్, వీరేశం, గ్రామ యువకులు పెద్దలు పాల్గొన్నారు.

## సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ జన్మదిన వేడుకలు

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**



చంపాపేటలో జరిగిన సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ జన్మదిన వేడుకలకు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు. జితేందర్ చేత కేక్ కట్ చేయించారు. కేకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి నియోజక వర్గ కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మరణించిన మహేందర్ కుటుంబానికి చేయూత

– మోత్కుపల్లి కాంగ్రెస్ నాయకుడు ఫిరంగి భాస్కర్



మొయినాబాద్ మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామ నివాసి ఈరుకోళ్ల మహేందర్, గురువారం మరణించడం,మహేందర్ కుటుంబానికి చేయూత అందజేసిన కాంగ్రెస్ యువ నాయకులు ఫిరంగి భాస్కర్, మహేందర్ బౌతిక దేహానికి నివాళులర్పిస్తూ.. వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 5500 రూపాయలు ఆర్థిక సాయం చేసిన యువకుడు భాస్కర్, ఈ కార్యక్రమంలో గండయ్య ,ప్రభాకర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు